ఆంధ్రపత్రిక చందాలు

		రూ.	అ.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25
భారతి (సాహిత్య మాసపత్రిక)			
సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

FOUNDER (LATE) ARAKA K NAGESWARA

బుధవారం 24 4 1963 ★★★ THE ANDHRA PATRIKA MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కోటారి వి. వి. సుబ్బారావు వారి
సిద్ధమంగళ సిల్కులు
కోటారి వి. వి. సుబ్బారావు & సంస్థ
ప్రైవేటు లిమిటెడ్,
18/1, 19 లోయర్ బజార్ రోడ్,
కలకత్తా - 1.

కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించే సూచన లేదు

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

కొలంబో రాజ్యాల సభ తిరిగి జరిగే ఏర్పాటు లేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

చైనా-భారత్ సరిహద్దు వివాదంపై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను అంగీకరించే లక్షణాన్ని చైనా ఇంత వరకు వ్యక్తం చేయలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్య సభలో ప్రకటించారు.

"నాకు తెలిసినంత వరకు ఆ ప్రతిపాదనలలో మార్పులను గురించి ఆలోచించడానికి ఇంకో సారి కొలంబో రాజ్యాలు సమావేశం కావాలని కూడా ఎవ్వరు సూచించివుండలేదు" అని గూడా అయన చెప్పారు.

రాజ్యసభలో నేడు శ్రీ బి. డి. ఖోబర్‌గడే ప్రభృతి ఐదుగురు సభ్యులు ప్రధాన మంత్రిని చైనా-భారత వివాదంపై ప్రశ్నించారు. చైనాలో ఈ జిల్లా ప్రధాన మంత్రి శ్రీ అలీ సబ్రీదాత్పాన్ని గురించి గూడా అడిగారు.

ఆ ప్రశ్నలకు సమాధానంఇస్తూ శ్రీ సబ్రీ నాల్గోరోజుల్లో ఢిల్లీకి రానున్నట్లు ప్రధానమంత్రి తెలియజెప్పారు.

చైనా,భారతదేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నంచేస్తామని శ్రీ సబ్రీ చెప్పినమాట నిజమేనాఅని, కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించగలదని అన్నదా అని మరికొందరు ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ ఇట్లా సమాధానంచెప్పారు: "అటువంటి అవకాశం ఎప్పుడూవుంటుంది. సరియైన పద్ధతియందు, అందుకు సిద్ధపరిచి కల్పిస్తుందనుకోవడం సహజం. అయితే చైనా వారికి కొలంబో ప్రతిపాదనలను ఆమోదించే సూచనమాగూడా అభివ్యక్తం చెయ్యలేదు.

జగత్యాల ఉప ఎన్నిక ఫలితము

13 వేల మెజారిటీతో కాంగ్రెసుఅభ్యర్థి విజయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23: జగత్యాల నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ కాసిగంటి లక్ష్మీనరసింహారావు ఇండిపెండెంటు అభ్యర్థిపై 13587 ఓట్లు మెజారిటీతో ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసరు జగత్యాలలో ప్రకటించారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లక్ష్మీనరసింహారావుకు 22,876 ఓట్లు, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సాంబిరెడ్డికి 9289 ఓట్లు వచ్చాయి. మరొక ఇండిపెండెంటు అభ్యర్థి కసూరి లక్ష్మణబాపుగారికి 1074 ఓట్లు వచ్చాయి. మొత్తము నియోజకవర్గములోని 60,577 ఓటరుకు 35105 ఓట్లు పోలైనాయి. అందులో 1866 ఓటు చెల్లనివి నిర్ధారణకాగా 33,239 ఓట్లు సక్రమమైనట్లుగా పరిగణించారు.

ఈ నియోజకవర్గంలో గత ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ డి. హనుమంతరావు ఓడిపోయారు. వారు పెట్టుకున్న దరఖాస్తుపై గత ఎన్నికలో ఎన్నికైన ఇండిపెండెంటు అభ్యర్థి ఎన్నిక లోపభూయిష్టమని తీర్పునివ్వడం జరిగింది.

అఖిలభారతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ జె. చొక్కారావు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు, ప్రచారశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. రామాపతి రావు, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ నిజయరంగారావు కాంగ్రెసు అభ్యర్థిపక్షాన ప్రచారముచేసిన ప్రముఖులలో వున్నారు.

24 న రాజధానికి ఆలపాటి ప్రయాణం

తెనాలి, ఏప్రిల్ 23: ఉపకారాల శాఖా మంత్రి, శ్రీ ఆలపాటి వెంకటరామయ్య మరి పది పాయంత్రం గ్రాండు ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఇచటనుండి హైదరాబాదుకు వెళ్ళనున్నారు. (స్వ. వ.)

ఆడినోవర్ వారసుని సమస్య పరిష్కారం

ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఎల్హార్డ్ నియామకానికి ఆమోదం

బాన్, ఏప్రిల్ 23.

తరువాత తదనంతరం పశ్చిమజర్మనీ ఛాన్సలర్ పదవిని ఆర్థికమంత్రి ప్రొ. లడ్విగ్ ఎల్హార్డ్ ఆ నియామకానికి నిరాకరిస్తూ డా. కోన్రాడ్ అడినోవర్ చాలా సేపు గట్టిపోరాటాన్ని సాగించారు. కాని చివరకు ఓటమిని అంగీకరించారు.

క్రిస్టియన్ డెమొక్రాటిక్‌పార్టీ పాలక వర్గం సమావేశమైనప్పుడు శ్రీ అడినోవర్ అధికారపక్షాలకు డా. ఎర్హార్డ్‌ను సమర్థించటంతో పార్టీ పార్లమెంటు సభ్యులకు డా. ఎర్హార్డ్ పేరును తన తదనంతరం చాన్సలర్‌గా ప్రతిపాదించడానికి చివరకు అంగీకరించారు.

విదేశాంగమంత్రి శ్రీ గెర్హార్డ్ స్కోడర్ కూడా డా. ఎర్హార్డ్‌ను సమర్థించటంలో డా. అడినోవర్‌ను సమర్థించేవారెవరూ లేకపోయారు.

పార్టీ విపరీతంగా వర్తిడిచేస్తున్నందున 87 ఏళ్ళ అడినోవర్ ఈ నిర్ణయాలలో పదవీ విరమణచేయటానికి అంగీకరించారు. ఆర్థిక మంత్రి ఛాన్సలర్ పదవికి తగదని వారింతకాలం భావించారు.

ఈ నిర్ణయంతో ఛాన్సలర్ పదవిని ఎవరు అలంకరించాలా అన్న సమస్యపై నెలలతరబడి జరుగుతున్న అలజడి ముగిసింది.

ఆర్థికమంత్రి వయస్సు 66 ఏళ్ళు. 1948లో వారి పదవి వచ్చారు.

పార్టీ నిర్ణయం గూర్చి నేడే అధికార ప్రకటన వెలువడనున్నది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సమావేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్వాహక సమావేశము. కార్యవర్గ సమావేశములు ఏప్రిల్ 26 27 తేదీలలో జరుగుతాయి.

పొదుపులోనే భద్రత వుంది
మీ దీ, మీ దేశానిదీ కూడా

రాజధానిలో టీ ధర 15 పైసలకు హెచ్చింపు

హైదరాబాద్, ఏప్రిల్ 23: హైదరాబాద్ సికింద్రాబాద్‌లోని కిరాణా వర్తకులు సరుకు లేదనిచెప్పి వంచదారను అమ్మటకు నిరాకరించారు. కొంతమంది ఇష్టం వచ్చిన ధరలు చెపుతున్నారు. స్టాకిస్టులు సరుకును దాచుటకు యత్నించుటవలన చిల్లర వర్తకులు కూడా ఆదానికి దిగారు.

ఇంతవరకు క్వింటల్ వంచదార ధర రు. 115-40 లు వుండేది. ఇప్పు డది 'బ్లాకు' బజారులో రు 135 నుంచి రు 140 వరకు వుంది. హోటళ్ళు టీ ధరను 13 పైసలు నుండి 15 పైసలకు హెచ్చించారు.

నదీజలాల కేటాయింపు: పునః పరిశీలనకు హఫీజ్ ఇబ్రహీంహామీ

మహారాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బార్వే ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:

కృష్ణా గోదావరీజలాల కేటాయింపు విషయంలో తాము పునఃపరిశీలన జరపగలమని కేంద్ర జలవిద్యుత్ శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తమకు వాగ్దానం చేసినట్లు మహారాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్. జి. బార్వే నేడు పత్రికా విలేఖరులలో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

శ్రీ బార్వే ఈ నదీజలాల వివాదాన్ని గూర్చి కేంద్ర జలవిద్యుత్ శాఖామంత్రితో చర్చించారు. ఆయనతో చర్చల సందర్భంలో ప్రస్తుతపు కేటాయింపులు చాలీచాలనివిధంగా వున్నాయని తాము నచ్చచెప్పినామనిగూడా శ్రీ బార్వే విలేఖరులకు తెలియజేశారు.

"ముఖ్యంగా మహారాష్ట్రకు తగిన నీటిని ఇప్పించాలని కోరాము. ఈ నదుల జలాలు తగినంతగా, పొదుపుగా ఉపయోగపడే విధంగా కేటాయింపబడాలని కోరాము" అన్నారు.

శ్రీ బార్వేతోగూడా మహారాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఎస్. కె. లాఖడే, నీటి పారుదలలమంత్రి శ్రీ ఎస్. బి. చవన్, ఉపమంత్రి శ్రీ మధుసూదన్ వైరాలేలు గూడ కేంద్రమంత్రితో చర్చలు జరిపారు.

ఈ సందర్భంలో కేంద్రమంత్రితో తమకు చైనా వాగ్దానం చెయ్యడమేగాక, వచ్చేనెల మొదటి వారంలోగా ఈ వ్యవహారాన్ని "ఆలోచించి తిరిగి పరిశీలిస్తామని, అందాకా, కృష్ణా గోదావరి లోయలో ఏ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతిని ఇవ్వమని ఆయన తమతో అన్నట్లు, అట్లా అని హామీఇచ్చినట్లు వీరు పేర్కొంటున్నారు.

మద్రాసులో వర్షం

మద్రాసు, ఏప్రిల్ 23: నేటి ఉదయం 10-11 గంటలమధ్య దాదాపు ముప్పావు గంటసేపు ఇక్కడ వర్షం కురిసింది. ఆకాశం సాయంత్రవరకు మేఘావృతమయ్యే వున్నది.

పాకిస్తాన్‌లో భారత్‌పై చైనా విషప్రచారం

లండన్, ఏప్రిల్ 23: చైనావాళ్లు భారత్ కుతంత్రాలను పన్నుతున్నదనటానికి నిదర్శనాలు దొరికినవంటూ పెకింగ్ రహస్యంగా జారీ చేసిన ఒక ప్రకటన రాష్ట్రపతి భవనంలో ప్రచారం చేయబడుతున్నదని, పాకిస్తాన్‌లోని మాజీ కమ్యూనిస్టులు కార్మిక నాయకులు, రైతులు, జాతీయపార్టీ అనుయాయులుగా నటిస్తూ దీనిని ప్రచారం చేస్తున్నారని 'సన్‌డే టెలిగ్రాఫ్'కు రావల్పిండినుండి అందిన వార్త తెల్పుతున్నది.

పాకిస్థాన్‌లో కమ్యూనిస్టుపార్టీని నిషేధించారు. కమ్యూనిస్టులపై గట్టి నిఘా ఉంటున్నది. అందువల్ల మాజీ కమ్యూనిస్టులు ఇందుకు తమకు అనుకూలులైన కొందరినినిరుమ్మన్నారు.

పాకిస్థానీ కమ్యూనిస్టులకు పెకింగ్ పట్ల అభిమానం ఉన్నది. దానికితోడు ఇటీవలచైనా-పాకిస్థాన్ సరిహద్దు వివాదం భారత్‌ను ఉభయదేశాలకు ఉమ్మడి శత్రువుగా నిలబెట్టటంతో వారి పని మరింత సులభక అయ్యింది.

పాకిస్థాన్, నేపాల్, బర్మాలతో వివాదం కుదుర్చుకున్న సూత్రం ప్రకారమే చైనా భారత్‌తో సరిహద్దు వివాదాన్ని చేసుకునేదే కాని కాలింపాంగ్‌లో భారతీయుల భారీ ఆయుధ స్థావర మొకటి బయటపడటంతో చైనాకు జ్ఞానోదయ మయ్యిందని చైనా ప్రకటననెల్లడి చేసింది.

లడక్‌లో దలైలామా ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి శ్రీ నెహ్రూ నిర్మాణ్ము చేస్తున్నట్టు చైనాకు ఖచ్చితమైన వర్తమానం చేరిందని పెకింగ్ తెల్పింది. లామా ప్రభుత్వం నిర్మాణితే పెకింగ్‌కు బాధ్యులు తీవ్రప్రమాదంగా తయారవుతారనే సంగతిని పెకింగ్ అంగీకరిస్తున్నట్టు దీనివల్ల తెలుస్తున్నది.

భారత్ చైనాతో పోరాటానికి అమెరికా ఆయుధ సహాయాన్ని స్వీకరిస్తున్నందున పెకింగ్‌కు ఆసియాలో భారతదేశం రూపు లేకుండా చేయటం తప్ప గత్యంతర లేదని ప్రకటన పేర్కొన్నది. (పాఫెన్)

ఆడినోవర్ వారసుని సమస్య పరిష్కారం

ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఎల్హార్డ్ నియామకానికి ఆమోదం

బాన్, ఏప్రిల్ 23.

తరువాత తదనంతరం పశ్చిమజర్మనీ ఛాన్సలర్ పదవిని ఆర్థికమంత్రి ప్రొ. లడ్విగ్ ఎల్హార్డ్ ఆ నియామకానికి నిరాకరిస్తూ డా. కోన్రాడ్ అడినోవర్ చాలా సేపు గట్టిపోరాటాన్ని సాగించారు. కాని చివరకు ఓటమిని అంగీకరించారు.

క్రిస్టియన్ డెమొక్రాటిక్‌పార్టీ పాలక వర్గం సమావేశమైనప్పుడు శ్రీ అడినోవర్ అధికారపక్షాలకు డా. ఎర్హార్డ్‌ను సమర్థించటంతో పార్టీ పార్లమెంటు సభ్యులకు డా. ఎర్హార్డ్ పేరును తన తదనంతరం చాన్సలర్‌గా ప్రతిపాదించడానికి చివరకు అంగీకరించారు.

విదేశాంగమంత్రి శ్రీ గెర్హార్డ్ స్కోడర్ కూడా డా. ఎర్హార్డ్‌ను సమర్థించటంలో డా. అడినోవర్‌ను సమర్థించేవారెవరూ లేకపోయారు.

పార్టీ విపరీతంగా వర్తిడిచేస్తున్నందున 87 ఏళ్ళ అడినోవర్ ఈ నిర్ణయాలలో పదవీ విరమణచేయటానికి అంగీకరించారు. ఆర్థిక మంత్రి ఛాన్సలర్ పదవికి తగదని వారింతకాలం భావించారు.

ఈ నిర్ణయంతో ఛాన్సలర్ పదవిని ఎవరు అలంకరించాలా అన్న సమస్యపై నెలలతరబడి జరుగుతున్న అలజడి ముగిసింది.

ఆర్థికమంత్రి వయస్సు 66 ఏళ్ళు. 1948లో వారి పదవి వచ్చారు.

పార్టీ నిర్ణయం గూర్చి నేడే అధికార ప్రకటన వెలువడనున్నది.

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్టునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కాసఖ్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికీ మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేటు లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

డా॥ లోహియా అభ్యర్థిత్వం

యు. పి. స్వతంత్రపార్టీలో విభేదాలు

ఫతేపూర్ ఏప్రిల్ 22. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఆదేశాన్ని తిరస్కరించి ఫతేపూర్ జిల్లా స్వతంత్రపార్టీ లోకసభ ఉపఎన్నికలో డా॥ లోహియా అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి నిశ్చయించుకున్నది.

చివరి దశలో రాష్ట్రపార్టీ డా॥ లోహియా విషయంలో తనఅభిప్రాయాన్ని మార్చుకున్నది. కాని జిల్లాపార్టీ ఆ మార్పుకు తలఒగ్గలేదు.

పాదముల కణువులు తప్పక నివారింపబడును. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.
Dr. T. S. Chellaperumal,
Sankaranainar kovil.

కావలెను

మా "కాశ్మీర్ బ్యూటీ" చేనేత పీరెంప్రసిద్ధికై, ఆకర్షణీయమైన షరతులమీద వీరనుకూలమందు పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు: Verma & Co., 177. Matia Mahal, Delhi-6.

భారత ప్రభుత్వము
ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ
No.6(24)-62-B/ST1-(Disposals)

మద్రాసు,హార్బరు గడౌనువద్ద నిల్వయుండు ఈ డి. పి. టి. డ్రమ్ములు, ఖాళీ బి. హెచ్. పి. డ్రమ్ములు, పనికిరానిగోనెలు, పనికిరాని యితర వస్త్రములను రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), దక్షిణ ప్రాంతం, మద్రాసు వారిచేత అసిస్టెంటు డైరెక్టర్ (డిపో) హార్బర్ గడౌనులు, మద్రాసువారి ఆఫీసువద్ద తేదీ 6-5-63 ఉ॥ 11 గంటలకుబహిరంగ వేలమందు విక్రయింపబడును. సరకుల క్యాటలాగు మరియు వేలపు షరతులకు, అసిస్టెంటు డైరెక్టర్ (డిపో) హార్బర్ గడౌనులు మద్రాసువారికి దరఖాస్తుచేసి ఉచితముగా పొందవచ్చును.
DA-XIX(33)/63

టెండరు నోటీసు

కావలి పంచాయితి (నెల్లూరు జిల్లా)
1963 వ సం॥రము ఏప్రిల్ నెల తే30ది మంగళవారము మధ్యాహ్నము 12 గం॥ వరకు పంచాయితి కార్యనిర్వహణాధికారిచే పంచాయితి ఆఫీసువద్ద యీ క్రిందివిధి సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. ఎస్టిమేట్లు టెండరు నందు సంబంధించిన రికార్డు ఆఫీసు పని చేయుకాలములో చూచుకొనవచ్చును.

పని వివరము	ధరావత్తు
1. తంబళ్ళగుంటను పార్కుచేయుట మీద రీసైక్లింగు గోడకట్టుటకు ఎస్టిమేటు రు. 12000	600

Note: పైపని తే 31-7-63ది లోగా పూర్తిచేయవలెను.
నం. పి. రామనుబ్బారెడ్డి,
తే20-4-63ది. కార్యనిర్వాహణాధికారి.

ఒక ముఖ్యవార్త - సవిన తయారీ
పిక్‌నిక్ పాకెట్ రేడియో
ఇపుడు పాకెట్ రేడియో. సిగరెట్ కేసుకంటే తక్కువ. తేలికైనది. స్థానికంగా ప్రసారంలో ప్రత్యేకతను నివవచ్చును. ఇతర రేడియోలకంటే తక్కువఖర్చు. సులభముగా ఉంచుకొనుటకుఅనువైనది. అందమైనది. పైపైనుతో పాటు ఉపయోగమునకు సిద్ధముగా వచ్చబడును. 3 సం. గ్యారంటి. నెం. LR77 ధర రు. 33/-డీలక్స్ రకం నెం. GM 156 ధర. రు. 45-50. వి. పి. పి. చార్జీలు రు. 3-50 అదనం. తోలుకేసు ధర రు.5-50.ఇంగ్లీషులో వ్రాయవలెను.
KUBER & CO. (AP-R)
P.O. Box 1268 - DELHI-6.

కర్నూలు పంచాయతిసమితి
చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు, యల్. యస్. ఫారము పద్ధతిని ఈ దిగువ నుదహరించిన పనులకుగను కర్నూలు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే కర్నూలు పంచాయతి సమితి ఆఫీసులో తేదీ 9-5-1963 సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు ఆ టెండర్లు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును. టెండరు షెడ్యూల్సు 6-5-63 తారీఖునుండి 8-5-63 తారీఖువరకు సమితి ఆఫీసులో అమ్మబడును.
(1) కర్నూలు పంచాయతి సమితి ఆఫీసు భవనమును కట్టించుట - ఎస్టిమేటు రు. 28,000.
టెండరు ఫారము ఖరీదు: 10-20.
ప్రథమ ధరావత్తు : రు. 700/-
పూర్తి చేయవలసిన కాలము: 6మాసములు
(సం) ఆర్. హరిహరరావు,
బ్లాకుడెవలప్‌మెంటు, ఆఫీసరు, కర్నూలు.

శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం, రాజమండ్రి వారి
ఉత్తరదేశ యాత్ర స్పెషల్ జనతా క్యారేజీలు
తేది 30-4-63 ఉ॥ 7-10 గంటలకు రాజమండ్రి స్టేషనునుండి బయలుదేరును
45 క్షేత్రములు : : 58 రోజులు ప్రయాణం
రెండు పూటలు భోజనంతో పూర్తి టిక్కెట్టు రు. 350/-లు. 3 నుండి 12 సం॥ లోపు పిల్లలకు అర్ధ చార్జీ. బదరి వెళ్ళువారికి బస్సు చార్జీ అదనం. కొద్ది టిక్కెట్లు మాత్రమే కలవు. రు. 50/-లు వెంటనే అడ్వాన్సుగా పంపించి మీ సీటు రిజర్వు చేయించుకోవలెను.
వివరములకు : కార్యదర్శి,
శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం (రిజిష్టర్డు), రాజమండ్రి



చిత్తూరులో సహకార చక్కెర ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ 15 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు ఆర్థికమంత్రి శ్రీ బహ్మానందరెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డిగార్లనుకూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

నిర్బంధ పొదుపు బిల్లు రాజ్యాంగ విరుద్ధం

లోక్‌సభలో పలువురు సభ్యుల విమర్శ: కోర్టుకు పోతామని రంగా హెచ్చరిక

రాజ్యాంగ సమ్మతమేనని మంత్రి సేన్ భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

నిర్బంధపొదుపుబిల్లును ఎప్పుడో ఒకప్పుడు సుప్రీంకోర్టుముందుకు తీసుకొనివెళ్ళి సవాలుచేస్తామనే భావిస్తున్నామని, కాబట్టి ఈ బిల్లును సభముందుకు తీసుకొనివచ్చేముందు ప్రభుత్వం నిపుణులను సంప్రతించి వారి అభిప్రాయం తీసుకోవటం మంచిదనీ ఆచార్య రంగా నేడు లోక్‌సభలో ఈ బిల్లు చర్చకు వచ్చినప్పుడు సూచించారు.

ఈ పథకంపై ముందు ముందు ఎలాంటి చిక్కులు బయలుదేరటానికి అవకాశం ఉండేదీ ముందే ఊహించి ఉన్నందువల్ల నా యునాదివుణుల సలహా తీసుకునే యీ పథకం ప్రవేశపెట్టామని ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ తెలిపారు జేశారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ మాట్లాడుతూ నిర్బంధపొదుపు పథకం, రాజ్యాంగంలోని 39 (బి)(సి) అధికరణానికి అనుగుణంగానే ఉన్నదన్నారు.

దేశంలోని బీదవర్గాలవారిమీద ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్బంధ పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టటం అనుచితమనీ పేర్కొంటూ, మొత్తంమీద సభ్యులు యీ బిల్లును వ్యతిరేకించటం జరిగింది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, బిల్లును ప్రతిపాదిస్తూ వ్యవసాయవర్గం వారికి యింకా ఎక్కువ రాయితీలు యివ్వటం ఉచితం కాదని చెప్పారు. రైతులకు వూరికే మినహాయింపక పోయినా కనీసం, యీ బిల్లునుంచి మినహాయింపుకు నిర్దేశించిన పరిమితిని హెచ్చించాలని సభ్యులు గట్టిగా కోరారు.

నిర్బంధ పొదుపు పథకపుబిల్లు రాజ్యాంగ రీత్యా చెల్లుబాటు అవుతుందా? కాదా? అనే అంశంపై గంటన్నరసేపు వాదోపవాదాలతోనే పరిపోవటంవల్ల చర్చ ముగియలేదు.

ప్రధానమైన మార్పులు

నిర్బంధ పొదుపుబిల్లులో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు కొన్ని ప్రధానమైన మార్పులు ప్రకటించారు.

భారతదేశం వెలుపల రిజిస్టరుచేయబడిన విదేశ కంపెనీల బ్రాంచీలకుగూడా యీ పథకం వర్తించేందుకు వీలుగా ప్రభుత్వం, యీ బిల్లుకు కొన్ని సవరణలు ప్రతిపాదించిందని ఆయన చెప్పారు. దీనివల్ల భారతదేశంలోని ఆ కంపెనీల ఉద్యోగులు నిర్బంధంగా పొదుపుచేయవలసిన బాధ్యతనుంచి తప్పించుకునే అవకాశం ఉండదు.

ఆదాయపు పన్ను చెల్లించవలసిన వ్యక్తులు, సంఘాల ఉద్యోగులకు ఈ బిల్లు వర్తించేటట్లుగూడా ఇంకో కొత్త క్లాజు ఒకటి ఇందులో చేర్చటం జరుగుతున్నది.

వృత్తులమీద, వ్యాపారాలమీద పన్నులు చెల్లించేవారిని ఈ పథకానుంచి మినహాయించాని రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించిన మీదట నిర్ణయించటం జరిగిందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఆదాయపు పన్ను పరిమితికి లోబడినవారికే యీ సౌకర్యం వర్తిస్తుంది.

భూమి, ఆస్తుల సమిష్టి యజమానులను గూడా యీబిల్లుక్రింది కి తీసుకొనివచ్చేటట్లు దీనిని సవరిస్తున్నామని ఆయన తెలియజేశారు.

ఆదాయపు పన్నుకు లోనుకాకుండా ఏడాదికి రు 150 లు, అంతకు మించిన ఫింఛన్లు (గ్రహించే వ్యక్తులను మినహాయించేటట్లు 'జీతము' యొక్క నిర్వచనాన్ని సవరించటం జరుగుతున్నది.

పొదుపుచేసే వ్యక్తి మరణించినప్పుడు డిపాజిట్ డబ్బును ముందుగానే తిరిగి చెల్లించటానికి సంబంధించిన నిబంధనను సరిక్రింత విస్తరిస్తున్నారు.

ఈ చట్టంయొక్క అన్ని నిబంధనలమంచిగాని, కొన్ని నిబంధనల మంచిగాని, ఒక ప్రకటన చేయటంద్వారా ఎవరైనా ఒక వ్యక్తిని గాని వర్తింపగాని ప్రభుత్వం మినహాయించేందుకు వీలుగా ఒక కొత్త క్లాజును యిందులో చేరుస్తున్నారు.

ఆదాయపన్నుకు చెల్లించవలసినదానికంటే విస్తృతమైన పరిధిలో నిర్బంధ పొదుపు పథకం ప్రవేశపెట్టటంలో చాలా చిక్కులున్నాయనే రాష్ట్రాలు వ్యక్తంచేసినందువల్ల యీ మార్పు జరుగుతున్నది.

రైతులకు ఎక్కువ రాయితీలు: మొరార్జీ తిరస్కృతి

వ్యవసాయవర్గాలకు ఇంకా ఎక్కువ రాయితీలు యివ్వాలన్న సూచనలను శ్రీ మొరార్జీ నిరాకరించారు. అయిదు రూపాయలో లేదు భూమి శిస్తు చెల్లిస్తున్నవారికి మినహాయింపు పరిమితిని హెచ్చించటంలో ఇంకా తక్కువ పరిమితిని నిర్ణయించాలని కోరుతున్న కొన్ని రాష్ట్రాల కోర్కెలకు వ్యతిరేకంగా పోవలసి వచ్చిందని ఆయన తెలిపారు. దేశంలో భూమి శిస్తు చెల్లిస్తున్న అయిదారుకోట్లమంది వ్యక్తుల్లో, దాదాపు సగంమంది అయిదు రూపాయల లోపు శిస్తు చెల్లించవలసినవారేనని ఇప్పుడు స్పష్టంగా మినహాయింపబడతారనీ ఆర్థిక మంత్రి తెలియజేశారు. అయితే దీనివల్ల రావలసినడిపాజిట్ లో రు 5 కోట్లు మాత్రం తగ్గుతుందన్నారు.

ఇతర సవరణలు ప్రధానానికి లేదా విరణకు సంబంధించినవిగా ఉన్నాయని ఆర్థిక మంత్రి తెలిపారు.

తక్కువ ఆదాయవర్గాలవారి ఆర్థిక పరిస్థితిని కాపాడవలసిన అవశ్యకత ఎక్కువగా కనిపిస్తున్నందువల్ల, వారిని నిర్బంధ పొదుపు పథకంక్రిందకు తీసుకొనిరావటం అవసరమని తనకుతోచిందని ఆయన చెప్పారు.

ఈ డబ్బును ఏడాదికి నాలుగుశాతంవడ్డీతో అయిదు సంవత్సరాల తరువాత తిరిగి చెల్లించేయటం జరుగుతుంది. ఎలాంటి అప్పులున్నప్పటికీ యీ డిపాజిట్లను జప్తు చేయకుండా కాపాడుతారు.

నిజానికి యీ డిపాజిట్లు ప్రావిడెంట్ ఫండు లాంటివి: సంఖ్యంగా తక్కువ ఆదాయవర్గాలవారికి యీ పథకం ఎంతో ప్రయోజనకమైనది,

జాతి యీ మత్తు నిర్బంధంగా పొదుపుచేసే అభ్యాసాన్ని ఒకసారి అలవరచుకుంటే దానియొక్క భవిష్యత్ అభ్యున్నతికి గట్టి పునాది పడ్డట్లు అవుతుంది." అని శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

నిర్బంధపొదుపు, పన్ను ఎత్తివేతమాత్రం కాదనీ, ఆర్జన(పొదుపైన ఆస్తిఅనీ ఆర్థిక మంత్రి విశదం చేశారు.

నిర్బంధపొదుపుపథకం రాజ్యాంగవిరుద్ధం కాదు: సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: నిర్బంధపొదుపు పథకం రాజ్యాంగవిరుద్ధమైనదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందనే వదంతులు అసత్యమని సుప్రీంకోర్టు ఒక ప్రకటనలో తెలిపింది.

రైలే బోర్డుకు అమెరికా బుణం

ఎగుమతి దిగుమతి బ్యాంకుచే 190 లక్ష డాలర్లు

వాషింగ్టన్ ఏప్రిల్ 22: రైల్వేబోర్డువారి కార్యక్రమాలకు నిర్వహణకుగాను అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు 190 లక్ష డాలర్ల బుణాన్ని ప్రకటించింది.

ఈ మొత్తాన్ని వరణాసిలో కడుతున్న డీజిల్ ఇంజన్ల ఫ్యాక్టరీ పనులకు ఉపయోగిస్తారు. ఈ కర్మాగారానికి కావలసిన యంత్రాలు మొదలైన పరికరాలు కొనుగోలుకు మొత్తం వినియోగింపబడుతుంది.

ఈ అప్పును 15 సంవత్సరాలలో తీర్చవలసి వుంటుంది.

రోషన్ ఖాసం అపహరణ కేసు

వేరేకోర్టుకు మార్చాలని నేరస్థుల అర్జీ

హైదరాబాద్, ఏప్రిల్ 23 రోషన్ అపహరణ కేసులో నేరస్థులు అయిదుగురిలో నలుగురు కేసును 7 వ నగర మాజిస్ట్రేటు కోర్టునుండి మరొక కోర్టుకు మార్చించవలసిందిగా కోరుతూ సెషన్సుకోర్టుకు అర్జీ పెట్టుకున్నారు

రామచందర్ సింగ్, కైజర్, మొయిన్ ఉద్దీన్, సర్వార్, ఆలీపహిల్వాన్‌లు మార్చి 13: రోషన్ ఖాసంను అపహరించినట్లు పోలీసుల నేరారోపణ చేశారు.

మూడవ ప్రణాళికలో పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: మూడవ ప్రణాళిక కాలంలో పంచదార ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచే అవకాశం వున్నదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ధామస్ నేడు రాజ్యసభలో వెల్లడి చేశారు.

చెరుకు ధరను పెంచేందుకు గూడా ఆలోచన జరుగుతున్నట్లు ఆయన ప్రకటించారు.

అంకారా, ఏప్రిల్ 22 టర్కీలో 5గురు సైనికోద్యోగులు అరెస్టు చేయబడినట్లు రక్షణ శాఖవారు ప్రకటించారు.

మూత్రమేకాకుండా యితర విధాలుగా చూచినగూడా సమర్థనీయంకాదు: శ్రీ యస్. యన్. బెనర్జీ, (ఇండిపెండెంట్ ఉత్తరప్రదేశ్) బిల్లు ప్రతిపాదిత పథకం సేకరణకు వంపాలనూచిస్తూ ఆక్షేపణను ప్రతిపాదించారు.

ఇప్పటికే చాలా చలి అని జీతాలమీద ఆధారపడి యాత్ర గడుపుతూ అప్పుల్లో మునిగిఉన్న తక్కువ ఆదాయవర్గాల తాలూకు ఇద్దోళ్లుగురు తమ అవసరాలు తీర్చుకోవటానికి ముందు ముందు యింకా పెచ్చు పెడ్డి మీద ఋణాలు చేయవలసివస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆచార్యయస్ జి. రంగా(స్వతంత్ర-ఆంధ్ర) శ్రీ బెనర్జీ సవరణను బలపరుస్తూ రైతులు కూలీలు, యీ భారాన్ని భరించగల స్థితిలో లేదన్నారు. వీరిలో చాలామంది పుట్టెడు అప్పుల్లో మునిగి ఉన్నారనీ: వారికి రోజు గడవటం కష్టంగా ఉన్నదనీ ఆయన తెలిపారు.

శ్రీమతి రేణుకారే (కాం-పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ భూమిశిస్తు చెల్లించే విషయంలో నిర్ణయించిన మినహాయింపు పరిమితిని హెచ్చించాలన్నారు. ఏడాదికి రు 4200 జీతంవచ్చే ఉద్యోగులను గూడా ఈ పథకం నుంచి మినహాయించాలని ఆవేదన వ్యక్తంచేశారు.

ఏడాదికి రు 15 లేక రు 20 భూమిశిస్తు కట్టేవారిని యీ పొదుపు పథకంనుంచి మినహాయించాలని శ్రీ ప్రభాత్‌కౌల్ (కమ్యూనిస్టు, పశ్చిమ బెంగాల్) సూచించారు.

ఇంకా శ్రీయుతులు ఎ. పి. జైన్ (కాంగ్రెస్, మైసూర్) చంద్రప్రకాశ్ చౌదరీ (కాం-పశ్చిమ బెంగాల్) కుమారి సరోజినీ మహిషీ (కాం-మైసూర్) ఆర్. వి. బడే (జనసంఘం-మధ్యప్రదేశ్) గూడా యీ బిల్లుపై మాట్లాడారు,

న్యాయశాఖమంత్రి శ్రీ అశోక్ సేన్ మాట్లాడుతూ నిర్బంధపొదుపుపథకం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి జవాబితాలో ఉదహరించిన పద్దతిలో ఆర్థిక సాంఘిక కార్యక్రమాలకు ఉద్దేశించిన ఒక చర్యగా పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 39 (బి)(సి) నిబంధనకుగూడా యీ పథకం అనుగుణంగా ఉన్నదనీ కాబట్టి సభాధికారానికి లోబడే ఉన్నదనీ న్యాయశాఖమంత్రి తెలిపారు.

అనేకమంది సభ్యులు సలహాలేవో యీ బిల్లుయొక్క రాజ్యాంగ చెల్లుబాటినిగురించి ప్రస్తావించి యిది ఎన్ను ఎంతమాత్రం కాదని శ్రీ సేన్ వ్యక్తంచేశారు.

త్రివర్ణం

కోలార్ జట్టుపై హైదరాబాదు సిటీ కాలేజి గెలుపు

డా॥ స్వామినాయుడు మెమోరియల్ ఫుట్‌బాల్: మదరాస్ ఐ. సి. ఎఫ్. చే రాజమండ్రిజట్టు ఓటమి

రాజమండ్రి, ఏప్రిల్ 22: ఇక్కడ జరుగుతున్న డా. సుందరస్వామినాయుడు ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న సాయంత్రం, హైదరాబాద్ సిటీ కాలేజి ఓల్డ్ బాయిస్ జట్టు, కె. జి. యఫ్. స్పిరిటెడ్ యూత్ (కోలార్) జట్టును 3-1 గోలులతో ఓడించింది.

ఇంకో పోటీలో మదరాస్ ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు, రాజమండ్రి నిలబల్స్ ఫుట్‌బాల్ క్లబ్బును 1-0 గోలుతో ఓడించింది.

మొన్న కె. జి. యఫ్. స్పిరిటెడ్ యూత్స్ జట్టు (కోలారు) 'యంగ్ రైజింగ్ స్టార్స్' (నెల్లూరు) ను 1-0 గోలుతో ఓడించారు కోలారు జట్టులో కనకరాజు ఏకైక గోలు చేశారు.

నిలబల్స్ ఫుట్‌బాల్ క్లబ్ (రాజమండ్రి), సుందరన్ ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీల మధ్య జరిగిన మరో పోటీ 'డా' అయింది. ఉభయుల్లో ఏ జట్టూ గోలుచేయలేదు. (స్వ. వి.)

భారత్‌కు 4-0 గెలుపు

క్వాలాలంపూర్, ఏప్రిల్ 22:- డేవిస్‌కప్ టెన్నిస్ టోర్నమెంటు సెమీ ఫైనల్ పోటీల్లో నేడు జయదీప్ ముఖర్జీ భారత్), మలేషియా టెన్నిస్ ప్రతిభ డు యస్. ఆనందమోహన్‌ను 6-2, 6-2, 6-3 గేములతో ఓడించారు.

ముఖర్జీ గెలుపుతో భారత్‌కు 4-0 ఆధిక్యత చేకూరింది.

మొదటి రెండుసింగిల్స్ పోటీలు, డబుల్స్ పోటీ గెలుచుకోవటంతో భారతదేశం మలేషియాపై 3-0 ఆధిక్యత సాధించి జపాన్‌తో జరగబోయే అర్హతను సంపాదించింది.

భారత్: మలేషియా మధ్య జరుగవలసిన ఫైనల్ సింగిల్స్‌పోటీ వర్షంవల్ల రద్దు యిపోయింది.

వర్షం ఆరంభమైనప్పుడు ఆటలో భారత్ ఆధిక్యతలో ఉన్నట్టు అంపయర్ చిల్లీయూప్ (మలేషియా) ప్రకటించారు.

మైసూర్ శాసన సభ్యుని ఎన్నిక రద్దు

బెంగుళూర్, ఏప్రిల్ 20: బెంగుళూర్ (దక్షిణం) రిజర్వుడు నియోజకవర్గంనుంచి మైసూర్ శాసనసభకు ఎన్నికయిన శ్రీ డి. మునిచిన్నప్ప (ఇండిపెండెంట్) ఎన్నికను ఎన్నికల న్యాయస్థానం నేడు రద్దు చేసింది.

శ్రీ మునిచిన్నప్ప షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి కారనే కారణంగా ఆయన ఎన్నికను సవాలు చేసిన బి. బసవలింగప్ప దరఖాస్తును ట్రిబ్యునల్ అనుమతించింది.

కేరళ శాసనసభకు ఉప ఎన్నికలు

వివిధపార్టీల అభ్యర్థులు

తిరువేంద్రం, ఏప్రిల్ 13: తిరువేంద్రం 2 నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికలకు తమ అభ్యర్థులను నిల్పాలని కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు నిశ్చయించుకున్నాయి.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసుపార్టీ తన అభ్యర్థిని నిల్పటంలేదు. ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్న సన్యాసంగళం గోవిందపిళ్ళాని బలపరచాలని నిర్ణయించుకున్నది. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ కె. అరిరుద్దన్, పి.ఎస్.పి. అభ్యర్థిగా శ్రీ కె. కాడ్ ఎన్. సుబహ్మణ్య అయ్యర్ పోటీచేస్తారు.

ప్రతిష్టాత్మకంగా పరిగణింపబడుతున్న ఈ నియోజకవర్గానికి ఇదివరలో మాజీ ముఖ్యమంత్రి పట్టంతానుపిళ్ళై ప్రాతినిధ్యం వహించేవారు.

వళకూర్. పాతనంతిట్టా నియోజకవర్గానుంచి జరిగే ఉప ఎన్నికలకు కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు పోటీచేస్తారు. ఈ రెండు నియోజకవర్గాలలోనూ "తగిన ఇండిపెండెంట్" అభ్యర్థులను బలపరచాలని పి.ఎస్.పి. నిర్ణయించుకున్నది.

ఆహారధాన్యాల దుబారా 5-10 శాతం ఉన్నట్లు

శ్రీ శంకర్ వెల్లడి

బొంబాయి, ఏప్రిల్ 13: ఆహారధాన్యాలు వండిన నాటినుండి వాటిని నిల్వచేసేంతవరకు వివిధదశల్లో జరిగే దుబారా 5 నుండి 10 శాతంవరకు ఉంటుందని ఆహారవ్యవసాయశాఖ కార్యదర్శి, శ్రీ వి. శంకర్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఈ దుబారాను నిరోధించటానికి కేంద్ర, సహకారసంస్థలు కార్యక్రమం ఉద్దేశించబడిందని వారు తెల్పారు.

గిడ్డంగులు ప్రాథమికంగా చిన్నరైతుల ఉపయోగానికి ఉద్దేశింపబడ్డాయని కాని వర్తకులు తప్ప వారా సదుపాయాలను వినియోగించుకోవటంలేదని చిన్నరైతులలో మార్పు తీసుకుని రావటానికి ప్రభుత్వం ఒక పబ్లిసిటీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నదని వారు తెల్పారు.

పంచదారకు రేషను పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికిలేదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ధరలను తీవ్రంగా పరిశీలిస్తున్నాయని పంచదార ధరలను స్థిరంగావుంచటానికి ప్రయత్నాలు చేస్తున్నాయని వారు తెల్పారు. దేశమంతటా పంచదారకు ఒకేధరను ప్రవేశపెట్టటం సాధ్యంకాదని వారు చెప్పారు

పంజాబ్ పోలీసుకు గోల్డ్‌కప్ ట్రాఫీ

మదరాస్‌జట్టు ఓటమి

బొంబాయి, ఏప్రిల్ 22 బొంబాయి గోల్డ్‌కప్ హాకీ ఫైనల్లో నేడు విరామ సమయానికి ఒకగోలు తక్కువగా ఉన్న పంజాబ్ పోలీస్‌జట్టు, తరువాత పంజాబ్‌కొని మదరాస్ XI జట్టును 2-1 గోలులతో ఓడించింది. వీరి పోటీ యిదివరలో ఒకసారి డ్రా అయిఉంది. పంజాబ్ పోలీసులు. గత తొమ్మిదేళ్లలో యీ ట్రాఫీని గెలుచుకోవటం యిది మూడవసారి.

ఈ టూర్నమెంట్ ఫైనల్లో మదరాసు ప్రవేశించటం యిదే ఎభయంవిరామసమయానికి 10 నిముషాలముందు మదరాస్ సెంటర్ ఫార్వర్డ్ ఎడ్మండ్స్ మొదటగోలు కొట్టారు. విరామసమయం తరువాత 10 నిముషాలకు పంజాబ్ ఎన్‌సైడ్ రైట్ బల్‌బీర్ గోలు చేయటంతో ఉభయులు సమఉజ్జీలయినారు. గెలుపుగోలు కొట్టిన ఖ్యాతి ఇన్‌సైడ్‌లెఫ్ట్‌గుర్‌దేవ్‌సింగుకు దక్కింది. ఇంకా ఎవిమిది నిముషాలకు ఆట ఆఖరవుతుందగా యీగోలు అయింది. పంజాబ్ పోలీస్ రాజ్ కుమార్, హర్భజన్ సింగ్, ధరంసింగ్, జగత్ సింగ్: దలజీత్‌సింగ్. ఆస్‌గాన్‌చందర్, రాన్ అరూన్, బల్ బీర్‌సింగ్. ఉధామ్‌సింగ్ గుర్‌దేవ్‌సింగ్, దర్శన్‌సింగ్.

మదరాస్ XI మనీర్‌సేట్. గోకుల్ మంగేష్, బడిఉద్దిన్, అలీ ఉల్లాఖాన్, రషీద్. జబార్, కార్, ఎడ్మండ్స్, సుబ్బైయా, తిరుపతి.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.50; సా॥ 4; రా॥ 9.

కడపటి వార్తలు ఏప్రిల్ 25

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమం 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6 55 వార్తలు 7-15 ఎం. తాంతం 7 20 హిందూస్థానీ సంగీతం 7-30 లలిత సంగీతం 7 45 ఎస్. పి. కపాటి 8-15 విజయవాడ వారి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత సంగీతం 1 40 హిం. వా. 2-00 బి వారి 2-10 ఉ. వా. 2-20 ఓ వారి 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 పాట వా. 6-20 చదువు మహిళలు, ఉర్దూలో కుటుంబ కార్యక్రమం 7-15 మహాకవి శతకం 7-30 బి వారి 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 రేడియో వార్తలు 8-40 విరామ సంగీతం 8-45 భావం హార్మోనిస్ట్ : సారంగి 8-55 నేటి ప్రసంగము 9-15 ఉ. వా. 9-30 కవితా గోష్ఠి (సంస్కృతం) 10-00 వి. ఆర్. ఆరవాలి 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వారి 7-45 ప్రసారసమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వారి 9-00 ప్రసారసమాప్తి.

(42. 02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వారి 1-00 జె. సంజనియులు: వీణ 1-30 ఎ వారి 2-00 వాతావరణ సూచన 2-05 జె. అంజనియులు వీణ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వారి 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాత్రి నవేడిక గోష్ఠి 7-45 ఎ వారి 9-15 భారతదేశం చైనా భాతం 9-30 ఎ వారి 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని అన్నమాచార్య కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 పదరంగము కదంబకార్యక్రమం 7-30 పి. ఎస్. శాస్త్రి 8-15 దేశభక్తిగేయాలు 8-30 ఎస్. సూర్యనారాయణ యూత్ క్లారినెట్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1-00 ఎస్. సూర్యనారాయణ యూత్ క్లారినెట్ 1-30 భారతదేశము: చైనాధోరణి (రూపకం) 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 పాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కర్నాటక సంగీతం (హైదరాబాదునుండి రిలే) 8-30 రేడియో వార్తలు 8-40 విరామ సంగీతం 8-45 భావం హార్మోనిస్ట్ : సారంగి 8-55 నేటి ప్రసంగము 9-15 ఉ. వా. 9-30 కవితా గోష్ఠి (సంస్కృతం) 10-00 వి. ఆర్. ఆరవాలి 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వారి 7-45 ప్రసారసమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వారి 9-00 ప్రసారసమాప్తి.

(42. 02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వారి 1-00 జె. సంజనియులు: వీణ 1-30 ఎ వారి 2-00 వాతావరణ సూచన 2-05 జె. అంజనియులు వీణ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వారి 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాత్రి నవేడిక గోష్ఠి 7-45 ఎ వారి 9-15 భారతదేశం చైనా భాతం 9-30 ఎ వారి 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని అన్నమాచార్య క

కమ్యూనిస్టులకంటే లావోసుకు రక్షణ

అమెరికా హామీనిస్తే రష్యా వెళ్లడి

జార్స్ మైదానం అంతా పాథెట్ లావో వశమైతే తాము రంగంలోకి దిగుతారని సోనవాన ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 23

లావోస్ విషయంలో జినీవా ఒప్పందాలు భగ్నమయితే ఆ ప్రజలు కమ్యూనిజానికి ఎర కాకుండా చూసేందుకు ఏమిచేయాలో అమెరికా నిర్ణయించవలసివుంటుందని విదేశాంగమంత్రి డీనరస్క్ రాత్రి అన్నారు.

కమ్యూనిస్టు అనుకూలురైన పాథెట్ లావో వర్గం జినీవా ఒప్పందాల ప్రకారం ప్రధాని సౌవన్న ఫౌమాకు ఇవ్వవలసిన సహాయ సహకారాలను నిరాకరించిందని రస్క్ బహిరంగ ఉపన్యాసంలో అన్నారు.

దక్షిణ వియత్నాం, ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు గెరిల్లాలపై పోరాటంలో విజయం సాధించబోతున్నట్లుకూడా రస్క్ అన్నారు.

అమెరికా విదేశాంగ సహాయమంత్రి అడిలెయ్ పరిమన్ పారిస్‌లో ఫ్రెంచి విదేశాంగ మంత్రిని కలుసుకొన్నమీదట లావోస్ విషయం చర్చించేందుకు మళ్ళీ 14 దేశాల (జినీవా) మహాసభను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు.

ఫ్రాన్స్ అమెరికా ప్రిన్స్ సౌవన్నఫౌమా లావోస్‌లో శాంతిని కాపాడగల తటస్థ విధానాన్ని పూర్తిగా సమర్థిస్తున్నవన్నారు.

సోనవాన్ ప్రకటన

కమ్యూనిస్టు అనుకూలురైన పాథెట్ లావో వర్గం జార్స్ మైదానం అంతా ఆక్రమించుకొంటే తమసేన ప్రత్యక్షచర్యకు దిగుతుందని లావోస్ కుడివర్గానికి చెందిన ప్రధాని జనరల్ ఫౌమిహో సవాన్ నిన్న వియంతియేన్‌లో ప్రకటించారు. పాథెట్‌లావో ఆ పని చేస్తే మిత్రమ ప్రభుత్వం అంతరించినట్లేనని ఆయన అన్నారు.

జార్స్ మైదానంలో నిమా వాక్రయ ప్రాంతం జనరల్ కాంగ్‌లీ తటస్థవర్గ సేన ఆధీనంలోనే వున్నదనీ, దానికి పడమటి దిక్కున ఈ సేన కొత్త రక్షణ స్థానాలను ఏర్పరుచుకొంటోందనీ ఆ సమావాశ్రయాన్ని స్వాధీన పరుచుకొనేందుకు జరిగే ప్రయత్నాలను ఈ స్థానాలు అరికట్టగలవనీ తటస్థ వర్గసేన తాలూకు రహస్య సమాచారశాఖ అధిపతి అన్నారు.

జనరల్ కాంగ్‌లీతో నేడు రాజధానికి వచ్చారు. ప్రధాని సౌవన్నఫౌమా ఖింగ్‌ఖీలో నిన్న తమకూ పాథెట్‌లావో వాయుకులకూ జరిగిన సంప్రతింపుల చైనాన్ని ఈ సేనాని కి తెలుపుతారు.

జనరల్ లేరాకను వెళ్లడిన్నూ, పాథెట్ లావో వారివలెనే ఈయనకూడా జార్స్ మైదానంలో శాంతిని కాపాడటానికి ఒప్పుకొన్నారని ప్రధాని తెలియజేశారు.

అమెరికా నౌకా బలాల సమీకరణ

ఇది ఇట్లావుండగా అమెరికా నవ్యమహాకాదళానికి చెందిన మరికొన్ని పటాలాలను వియాం సింధుశాఖద్వారకు పంపుతారని తెలిపింది. లావోస్‌లో పరిణామాలద్వష్ట్యా ముందు జాగ్రత్తకై ఈ చర్య తీసుకొంటున్నట్లు అమెరికన్ అధికారులు అన్నారు.

లావోస్ కుడివక్షం (సవన్నభేట్) సేనలు రాజధానిలో విశేషంగా కనిపిస్తున్నవనీ, అమెరికాలో తయారైన 105 మి. మి, లిట్టర్లుగల శతఘ్నిదళం గాలిగుమ్మటం స్థైనికదళం వీటికి మద్దతుగా వున్నవనీ నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఈ సేనలు అమెరికన్ సైనిక సలహాదారుల ఆధ్వర్యాన యుద్ధసాధికలు చేస్తున్నట్లుకూడా ఈ వార్త తెలుపుతోంది.

జియంగ్‌ఖోవాంగ్‌లోని లావోస్‌లోసేనలో అమెరికా, తాయ్‌లాండ్, దక్షిణవియాన్ సేనాసులూ, చాంకైషేక్ మనుషులూ కొందరు వున్నట్లుకూడా ఈ వార్త పేర్కొన్నది.

వియంతియేన్, లువాంగ్ ప్రబాంగ్ పట్నాల మధ్యలోవున్న వాంగ్‌వియాంగ్ ఇప్పుడు పాథెట్ లావో చేతుల్లో వున్నట్లు తెలిపింది.

వాంగ్‌వియాంగ్‌లో ఇదివరకు తటస్థవర్గ సేన పాథెట్‌లావో సేనలకుండా వుండేవి. మరి ఈ పట్నాన్ని పాథెట్ లావో సేనలు పారదోలి పట్టుకున్నాయో, లేక రెండవపక్షం మెదలకుండావుంటే స్వాధీనమేచేసుకొన్నాయో తెలియలేదు.

ఏమైనా జినీవా ఒప్పందాలకు పూర్వం పాథెట్‌లావో వశంలోవున్న ఖిగ్‌ఖీ, బయింగ్ పాలాంగ్, వాంగ్‌వియాంగ్ మళ్ళీ వారి వశమైపోయాయి.

ఫౌమాద్వయసంకల్పం

'మళ్ళీ పోరుసాగితే, నేనుకూడా రంగంలో దిగుతాను' అని ప్రధాని ఫౌమా గతవారంలో ఒగవోట అన్నట్లు నేడు వెల్లడిచేయబడింది. ఏమైనాసరే తటస్థసేనను అంతరించనివ్వను. ప్రతిఘటిస్తాను. మా సేనలను వీడిపోకుండా వారు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రయత్నిస్తే ఎంతమాత్రం సహించను, అని ఆయన అన్నారట.

తటస్థసంఘం సక్రమంగా పనిచేసేటట్లు చూడాలి

వెంటనే పోరాటం విరమణ జరగాలనీ, అంతర్జాతీయ తటస్థసంఘం జార్స్ మైదానంలో సక్రమంగా పనిచేయగల అవకాశం కల్పించాలనీ భారత్ కోరినట్లు తెలిసింది.

లండన్లోని భారత హైకమీషనరు ఎల్. పి. సింగ్ నిన్న ఉదయం బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్‌ను లావోస్‌కు సంబంధించిన జినీవా మహాసభ సహాధ్యక్షుడూ అయిన లార్డ్ హోంను కలుసుకొని ఈ సంగతులు తెలియజేశారట.

లావోస్ అంతర్యుద్ధంలో ఏ పక్షానికీ బయటివారెవరూ భారీఎత్తున సహాయం చేయకుండా చూడాలని కూడా ఆయన సహాధ్యక్షులను కోరారట.

జార్స్ మైదాన ప్రాంతంలో అంతర్జాతీయ తటస్థీకరణ సంఘం ప్రతినిధులను భాయంగా వుంచాలని ప్రధాని సౌవన్నఫౌమా చేసిన సూచనను పాథెట్‌లావో నాయకుడు సాఫా నోవాంగు తిరస్కరించారు. సవన్న ఖేట్ వర్గం సైనికులు తటస్థవర్గ సేనలో చొరబడటం వల్లనే ఘర్షణలు పోరాటాలు జరగినవనీ, కమక రాజరిక పక్షానికి చెందిన ఆ గెరిల్లాలను వెంటనే వారి స్వస్థానాలకు పంపివేయాలనీ సాఫా నోవాంగ్ చెప్పినట్లు కూడా ప్రకటించబడింది.

ఈ ఉభయనాయకుల మధ్య శాశ్వతశాంతి సంరక్షణ విషయమై మళ్ళీ త్వరలో చర్చలు జరుగనున్నవి.

చౌతో సబ్రీ మంతనాలు

పెకింగ్, ఏప్రిల్ 22 : ప్రపంచ పరిస్థితులనుగుర్తించి, భారత-చైనా సరిహద్దు వివాదాన్నిగూర్చి అరబ్‌రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీ, చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లేతో 2 గంటలపాటు చర్చించారు. వారు ఏమి మాట్లాడింది తెలియరానప్పటికీ.

చైనీయ నిర్బంధితులు

నవచైనా వార్తాసంస్థ ఆరోపణలు

హాంకాంగ్, ఏప్రిల్ 22 : ఈ మధ్య భారతదేశం నుంచి చైనాకు పోయిన చైనీయ నిర్బంధితులను భారతదేశం పరిగ్గా చూడలేదనీ, వారిని వానా బాధలు పెట్టిందనీ నవచైనా వార్తాసంస్థ ఆరోపిస్తున్నది.

ఆ ఖైదీలను నిర్బంధ శిబిరంనుంచి మచ్చానుకు తీసుకువస్తున్నప్పుడు ఎక్కువ బాధించినట్లు ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

నేటి చర్చలు సాధించిన అభివృద్ధి ఏమీ లేదని సమస్య ఎదిరలో ఎక్కడ ఉన్నదో ఇప్పుడుకూడా అక్కడనే ఉన్నదని విశ్వసనీయ వర్గాలు తెల్పుతున్నారు.

ఉభయనాయకులు రేపటి ఉదయం తిరిగి సమావేశం కానున్నారు. అప్పుడు వారి ఉన్నత సలహాదారుల్లో కొంతమందికూడా హాజరవుతారు. నేటి సమావేశంలో సలహాదార్లు పాల్గొనలేదు.

ఉదయం జరిగిన సర్వసభ్యుల సమావేశంలో మామూలు లాంఛనాలు జరుపబడ్డాయని శ్రీ భుట్టో స్వాగత వచనాలు, సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానంతో సమావేశం జరిగిందని తెలుస్తున్నది. సర్దార్ స్వరణ్ సింగ్ తమ సమాధానంలో మొదటి నాలుగు తదనంతరం జరిగిన చర్చల్లో ఉభయదేశాలు సమస్యను కొంతవరకు పరిష్కరించాయని కొన్ని చిక్కులను విడదీయగల్గామని తెల్పారు. ఈ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనటానికి తీవ్రకృషి జరగాలనేది భారత్ గాఢవాంఛ అని వారన్నారు. ఉభయదేశాల చర్చల్లో ఇది చివరిదని ఇందులో తగు అభివృద్ధిని సాధిస్తేనే అరమరలను చర్చలు సాధ్యమని శ్రీ భుట్టో అన్నారు. ఆవిషయమై ప్రస్తావిస్తూ శ్రీ సింగ్ ఘన విజయాన్ని సాధించాలనే ఆత్యాశతో తాము రాలేదని అవరిష్కృతంగా ఉన్న కొన్నివిషయాలపరిష్కారానికిగాను వచ్చామని తెల్పారు.

ఉభయులు ఒకరి వాదాన్ని మరొకరు ఇదివరలోకన్నా బాగా అర్థం చేసుకోగల్గారని ఈ చర్చలవల్ల తాము సమస్యలోని ప్రధానాంశాలను చూడగల్గామని శ్రీ స్వరణ్ సింగ్ తెల్పారు. ఉభయులమధ్య అనేక అభిప్రాయ భేదాలు ఉన్నాయని కాని ఉభయులు ఉన్న ఈ పరిస్థితిలో అది సహజమేనని కాశ్మీరు సమస్య వెనుక పెద్దచరిత్ర ఉన్నదని వారు చెప్పారు.

రావల్పిండిలో మొదటి వరుస చర్చలు పూర్తయ్యాక ఒకరిదేశంపై మరొకరు దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ భుట్టో ఒక నయుక్త విజ్ఞప్తిని చేశారు. ఆ విషయమై ప్రస్తావిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ కొంతమేరకు ఉద్రిక్తత తగ్గించగల్గామని చెప్పారు.

ఉభయదేశాలు ఒక్కొక్కసారి సంయుక్త విజ్ఞప్తికి భిన్నంగా నడుచుకున్నాయని కాని ఆదిఉభయ ప్రభుత్వాలమధ్య మాత్రమేగాక ప్రజలమధ్య గూడా సామరస్యం నెలకొల్పటానికి పరస్పర అర్థంచేసుకోవటానికి సాయపడిందని అదిన్నల్ప విషయమేమీకాదని వారు తెల్పారు.

వారిత్మాత్మక సంబంధాలను కలిగియున్న పాకిస్తాన్‌వంటి ముఖ్యమైన పొరుగురాజ్య విమి చెప్పినా దానిని పూర్తిగా పరిశీలించి అర్థంచేసుకోవటానికి తనతోపాటు భారతప్రభుత్వం, తన సహచరులు శాయశక్తులా కృషిచేస్తారని వారు హామీనిచ్చారు.

స్వాగతవచనాలను పల్కుతూ శ్రీ భుట్టో లోగడ జరిగిన చర్చలలో ఉభయులు ఒకరి వాదాన్ని మరొకరు బాగా అర్థం చేసుకోగల్గారని ఈ సమస్యలోని ప్రాతిపదిక, ప్రాథమిక సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనే ఉద్దేశంలో ఈ సమస్య మీద సహకరించటానికి పరుకోవాలని ఆత్రపడుతున్నామని తెల్పారు.

భారత ప్రతినిధులకు భుట్టో విందు

నేటిరాత్రి శ్రీ భుట్టో భారత ప్రతినిధి వర్గం గౌరవార్థం విందునీశారు.

ఉదయం సమావేశం పూర్తయ్యాక శ్రీ భుట్టో శ్రీ స్వరణ్ సింగ్‌కు ఇచటికి సమీపంలోవున్న సింధుసారిశామిక వ్యాపారవాడను చూపించారు. అచట వారు ఒక ప్రఖ్యాత పాకిస్తానీ బట్టమిల్లును చూశారు. అచట వారికి మిల్లువస్త్రాల సేవ ఏర్పాటు బహూకరించబడ్డాయి.

మిల్లు యాజమాన్యవర్గం ప్రధాని శ్రీ నెహ్రూకుకూడా సావనీర్లను యిచ్చినట్లు పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది.

కాశ్మీరు సమస్యపై ప్రస్తుతం జరుగుతున్న పాక్-భారత్ చర్చలు ఎంతవరకు అభివృద్ధిని సాధిస్తున్నదీ సభకు నివేదించవలసిందిగా నేడు రాజ్యసభలో కమ్యూనిస్టువర్గనాయకుడు, శ్రీ భూపేష్ గుప్తా కోరారు. సభ్యులకు ఈ చర్చల అభివృద్ధినిగురించి అధికారవర్తమానమేమీ తెలియరావటంలేదనిపాకిస్తాన్ పత్రికలు లేక తదితర విదేశీవార్తాపత్రికలు అందిస్తే సమాచారంపై ఆధారపడివలసివస్తున్నదని వారన్నారు. రాజ్యసభ ఈ చర్చలను గురించి చర్చించటానికి ఈ సమావేశంలో కొంతవ్యవధిని యివ్వాలని మరొకక్యూనిస్టు సభ్యుడు సభాపతిని కోరారు. అట్టిచర్చకు తాము ఎటువంటి వ్యవధిని కేటాయించలేమని సభాపతి, డా. జకీర్ హుస్సేన్ తెల్పారు.

సాండీస్ భారత్‌కు తిరిగిరానున్న సూచన

ఈ నెలాఖరున కరాచీ సెంటో మంత్రిస్థాయి సమావేశంలో పాల్గొన్నతర్వాత శ్రీ డంకన్ సాండీస్ భారత్‌ను సందర్శించే అవకాశం ఉన్నట్టు ధృవపరచగల సూచనేదీ భారత విదేశాంగమంత్రిత్వశాఖకు తెలియరాలేదు.

కరాచీ చర్చల్లో కాశ్మీరు సమస్యలో అభివృద్ధి గోచరిస్తే భారత మంత్రులతో తిరిగి సంప్రతింపులు జరపటానికి వారు భారత్‌ను సందర్శించవచ్చునని ఢిల్లీలోని బ్రిటిష్ దౌత్యవర్గాలవారు ధృవపరుస్తున్నారు.

అమెరికా దేశీయాంగ మంత్రి, శ్రీ ఫ్రిన్ రస్క్ కరాచీలో జరిగే సెంటో సమావేశంలో పాల్గొంటారు. తర్వాత ఢిల్లీచేరుకుని ప్రధాని, రక్షణమంత్రి, శ్రీ వై. బి. చవన్, ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయమంత్రి, శ్రీ టి. టి. కృష్ణమాచారితో సంప్రతింపులు జరుపుతారు. వారు ఢిల్లీలో రెండు రోజులు ఉంటారు.

వాస్తవిక ధోరణిలో కాశ్మీర్ పై కరాచీలో చర్చలు కొనసాగింపు

స్వరణ్ సింగ్ వివరణ: ఇక్కడ ఫలితం లేకపోతే ఇకముందు చర్చలు అనవసరమని భుట్టో

కరాచీ, ఏప్రిల్ 22 :

కాశ్మీరు సమస్యపై నేడిచట భారత-పాక్ మంత్రిస్థాయి చర్చల్లో అయిదవ వరుస చర్చలు ప్రారంభమయ్యాయి. ఉదయం సర్వసభ్యుల సమావేశం జరిగింది. మధ్యాహ్నం ఉభయ ప్రతినిధివర్గ నాయకులు, సర్దార్ స్వరణ్ సింగ్, శ్రీ భుట్టోల అంతరంగిక సమావేశం జరిగింది. ఈ సమావేశాలు చెరి ఒక గంటసేపు జరిగాయి.

సమావేశానంతరం కాశ్మీరు సమస్యపై ఏదైనా అభివృద్ధిని సాధించినదీ లేనిదీ తెల్పటానికి ఉభయ ప్రతినిధివర్గాల నాయకులు నిరాకరించారు.

ఒక పత్రికావిలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సర్దార్ స్వరణ్ సింగ్ తాము సమస్యను వాస్తవికధోరణిలో పరిశీలిస్తున్నామని తెల్పారు. కాశ్మీర్ సమస్యకు అందెలవారి పరిష్కారమార్గ మేదైనా ఉటుందా అనే ప్రశ్నకు జవాబిస్తూ వారు ఉంచెలవారిగా విభజించేముందు ఉభయదేశాలు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనవలసి యున్నదని చెప్పారు.

నేటి చర్చలు సాధించిన అభివృద్ధి ఏమీ లేదని సమస్య ఎదిరలో ఎక్కడ ఉన్నదో ఇప్పుడుకూడా అక్కడనే ఉన్నదని విశ్వసనీయ వర్గాలు తెల్పుతున్నారు.

ఉభయనాయకులు రేపటి ఉదయం తిరిగి సమావేశం కానున్నారు. అప్పుడు వారి ఉన్నత సలహాదారుల్లో కొంతమందికూడా హాజరవుతారు. నేటి సమావేశంలో సలహాదార్లు పాల్గొనలేదు.

ఉదయం జరిగిన సర్వసభ్యుల సమావేశంలో మామూలు లాంఛనాలు జరుపబడ్డాయని శ్రీ భుట్టో స్వాగత వచనాలు, సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానంతో సమావేశం జరిగిందని తెలుస్తున్నది. సర్దార్ స్వరణ్ సింగ్ తమ సమాధానంలో మొదటి నాలుగు తదనంతరం జరిగిన చర్చల్లో ఉభయదేశాలు సమస్యను కొంతవరకు పరిష్కరించాయని కొన్ని చిక్కులను విడదీయగల్గామని తెల్పారు. ఈ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనటానికి తీవ్రకృషి జరగాలనేది భారత్ గాఢవాంఛ అని వారన్నారు. ఉభయదేశాల చర్చల్లో ఇది చివరిదని ఇందులో తగు అభివృద్ధిని సాధిస్తేనే అరమరలను చర్చలు సాధ్యమని శ్రీ భుట్టో అన్నారు. ఆవిషయమై ప్రస్తావిస్తూ శ్రీ సింగ్ ఘన విజయాన్ని సాధించాలనే ఆత్యాశతో తాము రాలేదని అవరిష్కృతంగా ఉన్న కొన్నివిషయాలపరిష్కారానికిగాను వచ్చామని తెల్పారు.

ఉభయులు ఒకరి వాదాన్ని మరొకరు ఇదివరలోకన్నా బాగా అర్థం చేసుకోగల్గారని ఈ చర్చలవల్ల తాము సమస్యలోని ప్రధానాంశాలను చూడగల్గామని శ్రీ స్వరణ్ సింగ్ తెల్పారు. ఉభయులమధ్య అనేక అభిప్రాయ భేదాలు ఉన్నాయని కాని ఉభయులు ఉన్న ఈ పరిస్థితిలో అది సహజమేనని కాశ్మీరు సమస్య వెనుక పెద్దచరిత్ర ఉన్నదని వారు చెప్పారు.

రావల్పిండిలో మొదటి వరుస చర్చలు పూర్తయ్యాక ఒకరిదేశంపై మరొకరు దుష్ప్రచారాన్ని నిలిపివేయాలని శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ భుట్టో ఒక నయుక్త విజ్ఞప్తిని చేశారు. ఆ విషయమై ప్రస్తావిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ కొంతమేరకు ఉద్రిక్తత తగ్గించగల్గామని చెప్పారు.

ఉభయదేశాలు ఒక్కొక్కసారి సంయుక్త విజ్ఞప్తికి భిన్నంగా నడుచుకున్నాయని కాని ఆదిఉభయ ప్రభుత్వాలమధ్య మాత్రమేగాక ప్రజలమధ్య గూడా సామరస్యం నెలకొల్పటానికి పరస్పర అర్థంచేసుకోవటానికి సాయపడిందని అదిన్నల్ప విషయమేమీకాదని వారు తెల్పారు.

వారిత్మాత్మక సంబంధాలను కలిగియున్న పాకిస్తాన్‌వంటి ముఖ్యమైన పొరుగురాజ్య విమి చెప్పినా దానిని పూర్తిగా పరిశీలించి అర్థంచేసుకోవటానికి తనతోపాటు భారతప్రభుత్వం, తన సహచరులు శాయశక్తులా కృషిచేస్తారని వారు హామీనిచ్చారు.

స్వాగతవచనాలను పల్కుతూ శ్రీ భుట్టో లోగడ జరిగిన చర్చలలో ఉభయులు ఒకరి వాదాన్ని మరొకరు బాగా అర్థం చేసుకోగల్గారని ఈ సమస్యలోని ప్రాతిపదిక, ప్రాథమిక సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనే ఉద్దేశంతో ఈ సమస్య మీద సహకరించటానికి పరుకోవాలని ఆత్రపడుతున్నామని తెల్పారు.

భారత ప్రతినిధులకు భుట్టో విందు

నేటిరాత్రి శ్రీ భుట్టో భారత ప్రతినిధి వర్గం గౌరవార్థం విందునీశారు.

ఉదయం సమావేశం పూర్తయ్యాక శ్రీ భుట్టో శ్రీ స్వరణ్ సింగ్‌కు ఇచటికి సమీపంలోవున్న సింధుసారిశామిక వ్యాపారవాడను చూపించారు. అచట వారు ఒక ప్రఖ్యాత పాకిస్తానీ బట్టమిల్లును చూశారు. అచట వారికి మిల్లువస్త్రాల సేవ ఏర్పాటు బహూకరించబడ్డాయి.

మిల్లు యాజమాన్యవర్గం ప్రధాని శ్రీ నెహ్రూకుకూడా సావనీర్లను యిచ్చినట్లు పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది.

కాశ్మీరు సమస్యపై ప్రస్తుతం జరుగుతున్న పాక్-భారత్ చర్చలు ఎంతవరకు అభివృద్ధిని సాధిస్తున్నదీ సభకు నివేదించవలసిందిగా నేడు రాజ్యసభలో కమ్యూనిస్టువర్గనాయకుడు, శ్రీ భూపేష్ గుప్తా కోరారు. సభ్యులకు ఈ చర్చల అభివృద్ధినిగురించి అధికారవర్తమానమేమీ తెలియరావటంలేదనిపాకిస్తాన్ పత్రికలు లేక తదితర విదేశీవార్తాపత్రికలు అందిస్తే సమాచారంపై ఆధారపడివలసివస్తున్నదని వారన్నారు. రాజ్యసభ ఈ చర్చలను గురించి చర్చించటానికి ఈ సమావేశంలో కొంతవ్యవధిని యివ్వాలని మరొకక్యూనిస్టు సభ్యుడు సభాపతిని కోరారు. అట్టిచర్చకు తాము ఎటువంటి వ్యవధిని కేటాయించలేమని సభాపతి, డా. జకీర్ హుస్సేన్ తెల్పారు.

సాండీస్ భారత్‌కు తిరిగిరానున్న సూచన

ఈ నెలాఖరున కరాచీ సెంటో మంత్రిస్థాయి సమావేశంలో పాల్గొన్నతర్వాత శ్రీ డంకన్ సాండీస్ భారత్‌ను సందర్శించే అవకాశం ఉన్నట్టు ధృవపరచగల సూచనేదీ భారత విదేశాంగమంత్రిత్వశాఖకు తెలియరాలేదు.

కరాచీ చర్చల్లో కాశ్మీరు సమస్యలో అభివృద్ధి గోచరిస్తే భారత మంత్రులతో తిరిగి సంప్రతింపులు జరపటానికి వారు భారత్‌ను సందర్శించవచ్చునని ఢిల్లీలోని బ్రిటిష్ దౌత్యవర్గాలవారు ధృవపరుస్తున్నారు.

అమెరికా దేశీయాంగ మంత్రి, శ్రీ ఫ్రిన్ రస్క్ కరాచీలో జరిగే సెంటో సమావేశంలో పాల్గొంటారు. తర్వాత ఢిల్లీచేరుకుని ప్రధాని, రక్షణమంత్రి, శ్రీ వై. బి. చవన్, ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయమంత్రి, శ్రీ టి. టి. కృష్ణమాచారితో సంప్రతింపులు జరుపుతారు. వారు ఢిల్లీలో రెండు రోజులు ఉంటారు.

పాక్ చైనా సరిహద్దు ఒప్పందం పట్ల రష్యా ప్రధాని విముఖత

నెహ్రూ అభిప్రాయం: చైనా మళ్ళీ దాడి చెయ్యదని చెప్పేవీలు లేదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: భారత భూభాగానికి వర్తించే చైనా-పాకిస్తాన్ ఒప్పందంపట్ల రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ సుముఖత్వం ప్రదర్శించలేదని తమకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటు ఇష్టాగోష్ఠి సలహా సంఘానికి చెప్పారని తెలియవచ్చింది.

శ్రీ నెహ్రూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితి అక్కడ బోధారు అర్థంచారనీ, ఆయన రష్యా ఆలోచనగా ఉండటం భారతదేశానికీ, ప్రపంచానికీ కూడా మంచిదన్నభావం వ్యక్తంచేశారనీకూడ తెలిసింది.

పార్లమెంట్ యూనియన్‌లోనూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ ప్రస్తుత్ కుశ్చేవ్‌కుగల అధికారాన్నిగూర్చి, వలుకుబడిని గూర్చి వినవస్తున్న పరస్పర విరుద్ధమైన వార్తలపై మీ అభిప్రాయం ఏమిటని సభా సంఘసభ్యులు ప్రధానమంత్రిని ప్రశ్నించారు. నెహ్రూ ఈప్రశ్నకు సమాధానంచెబుతూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూకూడా క్రుశ్చేవ్ అధికారం, వలుకుబడి మరి అంత ఎక్కువగా కాకపోయినా బలమైనవిగానే ఉన్నాయని తాము అభిప్రాయపడుతున్నట్లు తెల్పారట.

భారతదేశంమీద చైనా మళ్ళీ దాడిచేసే అవకాశంఉన్నదా? లేదా? అని సభ్యుడు ప్రశ్నించగా, కొన్ని రాజకీయ అంశాలద్వష్ట్యా చైనీయులు మళ్ళీ దాడిచేసేవకాశం కనిపిస్తున్నా, దాని చెయ్యకుండా ఉండటానికికూడా కొన్ని కారణాలున్నాయనీ, ఆ విషయాలు ప్రస్తావించటం తగదనీ అర్థం ఏమిటో ఆయన వివరించలేదు.

కొలంబో సమావేశం ప్రతిపాదనలన్నట్లు చైనావైఖరిలో మార్పును చూచిన సూచనమీ తమకు కనిపించటంలేదని శ్రీ నెహ్రూ చెప్పారని తెలిసింది.

చైనా అధ్యక్షుడు శ్రీ లి షావో-చీ ఇండోనేషియా పర్యటన సందర్భంలో విడుదలైన సమిష్టి ప్రకటన కొలంబో ప్రతిపాదనల పట్ల చైనా వైఖరిలో మార్పును సూచించటంలేదు. ఏమైనప్పటికీ అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీ నాలుగురోజులో భారతదేశం ఎలాగూ వస్తున్నారు కాబట్టి, ఈ సందర్భంలో చైనా ప్రభుత్వం కొత్తగా ఏమని ఆలోచిస్తోందో ఆయన చెప్పగలుగుతారు.

మార్చి 5 వ తేదీన తాము వ్రాసిన లేఖకు చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై సంపారం తెలిసిన జబు ఇంతవరకూ తమకు అందలేదని శ్రీ నెహ్రూ సభాసంఘానికి తెలియజేశారు. అంతేకాక ఇండోనేషియాలో శ్రీ లియుషావోచీ పర్యటన ప్రారంభకాకమునుపు అధ్యక్షుడు శ్రీ సుకర్నోకు తాము వ్రాసినలేఖకు కూడా సమాధానం రాలేదని ఆయనచెప్పారు.

శ్రీ అలీ సబ్రీ పెకింగ్‌లో జరుపుతున్నదు తనవి ఇష్టమైన సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానాలు చెప్పారనీ శ్రీ సబ్రీ భారతదేశం వచ్చినమీదట కొంత సమాచారం అందచ్చునని మాత్రమే సూచించారనీ తెలిసింది.

సిక్కిం, భూటాన్‌ల పట్ల చైనా వైఖరిని గూర్చి కూడా సభ్యులు ప్రధానమంత్రిని ప్రశ్నించారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ, సిక్కిం, భూటాన్‌లతో భారతదేశానికల సంబంధాలను తమోదిస్తూ చైనా ప్రధాని గతంలోచేసిన కొన్ని ప్రకటనలను పేర్కొన్నారని తెలిసింది. అయితే చైనా ప్రభుత్వం ప్రస్తుతం ఏమి అనుకుంటోందో, దాని వైఖరి ఏమిటో తాము చెప్పలేమని ప్రధానమంత్రి అన్నారు.

లావోస్ పరిస్థితిగూర్చి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఆ పరిస్థితి కొంతవరకూ ఆందోళనకరంగా ఉన్నదనీ, ఉనియు పక్షాలవారూ ఒకరిమీద ఒకరు నేరారోపణ చేసుకుంటున్నారనీ శ్రీ నెహ్రూ అన్నారు.

'కాశ్మీర్ వివాద పరిష్కారానికి అమెరికా ప్రతిపాదనేదీ లేదు'

భారత్ పై తిరిగి చైనా దాడి చేయకపోవచ్చునని టాల్బట్

వాషింగ్టన్, ఏప్రిల్ 23: కాశ్మీరు వివాద పరిష్కారానికి అమెరికా ఎటువంటి ప్రతిపాదనను చేయటంలేదని సమీపప్రాచ్య,దక్షిణాసియా వ్యవహారాల సహాయ మంత్రి, శ్రీ ఫిలిప్ టాల్బట్ నిన్న వెల్లడి చేశారు.

అమెరికా వార్తాపత్రిక సంపాదకులకు అమెరికా విదేశీ విదేశాంగ్యాగూర్చి వెల్లడిచేస్తూ వారు భారతీ చైనాసుండివచ్చే అధికమైన పతి పీ ఎదుర్కొనటానికి భారత్, పాకిస్తాన్ దేశాలు తమ సంబంధాలను సవరించుకొని బాగుచేసుకోవటం అవసరమని అమెరికా విశ్వసిస్తున్నదని ఆ విషయాన్ని అమెరికా దాచుకోలేదని తెల్పారు.

ఈ ఉపఖండం సంయుక్తంగా చర్య తీసుకోకపోతే భారత్ చైనా దురాక్రమణనుండి తనను రక్షించుకోవటం కష్టమని వారు తెల్పారు.

తిరిగి చైనా భారత్‌పై దాడిచేస్తుందా అని ఒకరు ప్రశ్నించగా శ్రీ టాల్బట్ చెనీ ముల మనస్సులో ఏమున్నదో తమకు తెలియదు. అప్పటికి చైనా తిరిగి భారత్‌పై దాడిచేయకపోవచ్చు అనటానికి తమకు కొన్నికారణాలు కన్పిస్తున్నాయని తెల్పారు,

ఏ. ఎఫ్. పి. విలేఖరి ఇంకా ఇలా వ్రాసున్నారు :

భారత్‌కు పాశ్చాత్యరాజ్యాలు ఆయుధ సహాయం యివ్వటంతో చైనా భారత్‌పట్ల తన వైఖరిగురించి తిరిగి ఆలోచించుకోవలసి వచ్చిందని శ్రీ టాల్బట్ చెప్పారు. చెనీ-పాక్ సరిహద్దు ఒప్పందం పాక్-పాశ్చాత్య సంబంధాలకు హాని కలిగించలేదని వారు తెల్పారు. ఈ సరిహద్దు ఒప్పందం శ్రీఅయూబ్‌ఖాన్ కమ్యూనిస్టుచైనా విషయంలో మైత్రిబడుతున్నారనటానికి సూచనకాదా అనే ప్రశ్నకు వారి సమాధానం చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్ రాజధానం మరింత ఎక్కువగా కమ్యూనిస్టుల ప్రభావం క్రిందికి వస్తున్నదనే అర్థాన్ని సూచిస్తూ ఒకరేడియో విలేఖరి చెప్పినమాటలను వారు త్రోసిపుచ్చారు.

ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలని తీవ్రకృషి చేస్తున్నదని అమెరికా-ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు ఉన్నట్లుగా ఉన్నాయని అవి ఆ విధంగా కొనసాగుతాయని ఆశిస్తున్నామని శ్రీ టాల్బట్ తెల్పారు.

ఫేనీనదిపై పాక్ కట్టడాలు

1959 ఒప్పందానికి వ్యతిరేకమని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : ఫేని నదిమీద భారత భూభాగంలో తిరిగి పాకిస్తాన్ కట్టడాలు ప్రారంభించిందని, అట్లా చేయడం 1959 భారత్ – పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ప్రధానమంత్రి శ్రీ బరూబా ప్రశ్నకు సమాధానంగా లోక్‌సభలో ప్రకటించారు.

ఈ విషయమై త్రివుల్ప్రభుత్వం తూర్ప

తిథుల పంచాంగం

శ్రీశోభకృన్నామసంవత్సరం వైశాఖ శుక్లపాడ్యమి 1963 సం॥ ఏప్రిల్ 24 బుధవారం బు॥ పాడ్యమి రా. 10-4; ఆశ్విని ఉ. 7-47; భరణి తె. 4-44; వర్జ్యం సా. 4-10 ల 5-33 కు. శు॥ విదియ ఏప్రిల్ 25 గురువారం గు॥ విదియ సా. 6-22; కృత్తిక రా. 1-57; వర్జ్యం వ. 3-20 ల 4-45 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరతెర యుత్రియము తన మనంబునకగు దా
కలుకులకు వ్రాసియకునికి
కరుణము పరమధర్మవిధముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీశోభకృన్నామసంవత్సరం వైశాఖ శుక్లపాడ్యమి బుధవారం

సంయుక్త ప్రకటన

చైనా అధ్యక్షుడు పా వోచి ఇండోనీషియాలో పర్యటన ముగించుకొని బర్మాకు చేరుకున్నారు; బర్మాకుబయలుదేరే ముందు ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నోతో సమిష్టిగా ఒక ప్రకటన జారీచేశారు. అందులో భారత్-చైనా సరిహద్దు వివాదం విషయంలో చైనా వైఖరిని ఇండోనీషియా దాదాపు సమర్థిస్తున్నట్లే స్పష్టంగా వ్యక్తమవుతున్నది. అంతేగాక కొలంబో ప్రతిపాదనలకన్న ఆ ప్రతిపాదనలను తయారుచేసిన కొలంబో రాజ్యాలసభ నే ప్రధాన విషయంగా పరిగణించడం జరిగింది. అంటే ఇండోనీషియా అధ్యక్షుడు చైనాను కాదనలేని స్థితిలోపడి కొలంబో ప్రతిపాదనలనుకూడా అడుగుకు త్రొక్కడానికి అంగీకరించారన్నమాట. చైనా-భారత్ సరిహద్దువివాదం పరిష్కారానికి ప్రయత్నం చేయవలసిన డా॥ సుకర్నో ఈవిధంగా ఎదిరిపక్ష వాదాన్ని ఎలుకు అంగీకరించవలసి వచ్చిందన్నదే ప్రశ్న.

చైనా - భారత్ వివాద స్వరూపం ఏమిటో తెలియక డా॥ సుకర్నో ఇట్లా చేశారంటారా? కొలంబోసభలో పాల్గొన్న ఇండోనీషియాకు ఈ సమస్య స్వరూపం తెలియదనడం అర్థంలేనిమాట. అందువల్ల ఇప్పుడు ఈ సమిష్టి ప్రకటనలో ఇండోనీషియా అధ్యక్షుడు ప్రదర్శించిన వైఖరికి కారణాలు వేరేవుండిపుంటాయి. వాటికి భారత్-చైనా వివాదానికి అంతగా సంబంధం వుండకపోవచ్చు; అవి అంతరంగికమైన సమస్యలై వుండవచ్చు. అయినా ఆ ప్రకటనలో ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని వున్నందువల్ల చైనా విధానాలను, ఉద్రిక్త పద్ధతులను ఇండోనీషియా అధ్యక్షుడు ఆమోదించలేదనేలనుకోవలసి వస్తున్నది. అంతేగాక భారతదేశాన్నిగురించి చైనా ప్రకటిస్తున్న అభిప్రాయాలకు కూడా ఆ ప్రకటనలో తావు లేదు; భారతదేశం మంతనాలకు సిద్ధంకావడంలేదన్న చైనా విపరీత ధోరణులకుకూడా ఈ ప్రకటనలో స్థానంలేదు. అందువల్ల ఇండోనీషియా తన స్వంత సమస్యలను దృష్టిలోపెట్టుకొని చైనాతో వ్యవహరిస్తున్నా ఈ సరిహద్దు వివాదంలో కాంత అదుపుతో వ్యవహరిస్తున్నా ఈ సమస్యను శాంతియుతంగా, బాండుంగ్ సూత్రాలకు అనుగుణంగా పరిష్కారం చేసుకోవాలని కోరుతున్నట్లు ఆ సంయుక్తప్రకటన చెబుతున్నది. అందువల్ల సరిహద్దు వివాదంలో డా॥ సుకర్నో వైఖరి ఏమిటో స్పష్టమౌతూనే వున్నది.

అంతమాత్రంచేత ఈతగాడా లక్షణానికి అనుగుణంగా ఇండోనీషియా వ్యవహరిస్తున్నదని చెప్పలేము. కొన్నిరకాల "సామ్రాజ్యవాదాలంశే" ఒంటికాలిమీదలేచే ఈ దేశం చైనా అనుసరిస్తున్న విపరీతసామ్రాజ్యవాద ధోరణిని ఎట్లా సహిస్తున్నదో అర్థంకాకుండా వుంది. ఆంతరంగికమైన సమస్యలు చైనాతో తగాదాపడటానికి వీలు ఇవ్వడం లేదని అంగీకరించినా నిజాన్ని నిజంగా గ్రహించి ప్రకటించకపోవడంవల్ల అసలు పరిస్థితి అపార్థాలపాలయ్యే అవకాశం ఏర్పడుతుంది. ఈ అవకాశాన్ని కల్పించే వీలువున్న సమిష్టిప్రకటనకు డా॥ సుకర్నో భాగస్వామికావడం నిజంగా ఆశ్చర్యమే.

26 గురు మంత్రులతో కెనడా కొత్త ప్రభుత్వం

పియర్సన్ ప్రధానిగా ప్రమాణస్వీకారం

ఒటావా, ఏప్రిల్ 22: కెనడా ప్రధానిగా శ్రీ లెస్టర్ పియర్సన్ నేడు ప్రమాణం స్వీకరించారు.

శ్రీ పియర్సన్ మంత్రివర్గంలో శ్రీ పాల్ మార్టిన్ (59) విదేశాంగమంత్రిగా శ్రీ పాల్ హెల్లీటార్ రక్షణమంత్రిగా పనిచేస్తారు.

ఈ మంత్రివర్గంలో మొత్తం 26 గురు మంత్రులు వున్నారు.

చేతిగడియారాలు, స్టూడియో సామగ్రిదిగుమతికి లైసెన్సులు

విదేశీ మద్యానికి అనుమతి: క్రొత్తవిధానం ప్రకటన: అధికార ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అనగా 1963-64లో అమల్లో వుండే దిగుమతి విధానం గత 6 నెలల కాలంలోకంటె కొంచెం ఉదారమైనదిగా కనుపిస్తున్నది. ఈ విధానం నేటి సాయంత్రమే వివరంగా ప్రకటించబడింది. దీన్ని గురించి ఒక అధికార ప్రతినిధి ఇలా వ్యాఖ్యానించారు.

ప్రఖ్యాత దగుమతిదారులు దిగుమతిజేసుకునే సరుకుల వస్తువులసంఖ్య ఈ సారి 120 కు పెంచబడింది. గత 6 నెలలకాలంలో ఈ సంఖ్య 1 మాత్రమే. ఇప్పుడు వీరు రు 12. 96 కోట్ల నిలువకు దిగుమతి చేసుకోవచ్చు, అనగా గత 6 నెలలకంటే రు. 166 లక్షలు అదనం అన్నమాట. అనేక సందర్భాలలో వీరుడు విధించిన కోతలకు ముందుండిన పరిస్థితి పునరుద్ధరించబడుతుంది."

"అనలయిన వాడకందారుల విషయంలో గూడా ప్రభుత్వం కొంచెం ఉదారవిధానాన్ని అవలంబిస్తుంది. అయితే అదంతా మిత్రదేశాలు ఇచ్చే షరతులు లేని ఋణాలపై ఆధారపడివుంటుంది. వీరి సమావేశం వాషింగ్టన్‌లో ఈ నెల 30 నుండి మే 1 న జరుగుతుంది. ఈ ఆర్థికసంవత్సరం మొదటి ఆరు నెలలలో దిగుమతి బిల్లు గత 6 నెలలలో వుండినట్లే రు. 146 కోట్లు వుంటుంది; లేదా ఒకటి రెండు కోట్లు అధికంగా వుండవచ్చు."

దిగుమతివిధానం వివరించే ప్రతులు ఉభయ సభలకు నేటి సాయంత్రం సమర్పించబడినవి. ఈ విధానం అటు ఎగుమతులను, ఇటు రక్షణను, రెంటినీ దృష్టిలో వుంచుకొని అదనుగుణంగా రూపొందించబడినట్టిది. ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమయిన వస్తువుల దిగుమతికే కోటాలు మంజూరు చేయబడునని. అదేవిధంగా ఎగుమతుల వృద్ధిని దృష్టిలో వుంచుకొని మందులు, ఎక్స్-రేఫిలిం లు, గర్భనిరోధ రబ్బరు సాధనాలు, రసాయనాలు, మోటారు శకటాల భాగాలు, పుస్తకాలు, మున్నగునవాటికి కూడా దిగుమతికోటాలు ఇస్తారు.

గత 6 నెలల కాలంలో దిగుమతి పూర్తిగా నిషేధించబడిన ఇత్తడి, కంచులోహాలు, టిన్ సెర్ ఇంజన్ భాగాలు, మోటారుభాగాలు, స్టూడియో విద్యుచ్ఛక్తి-ప్రొజెక్టరుబల్బులు, ఎక్స్ పోజు చేసిన సినిమాటోగ్రాఫ్ ఫిలిం లు, చేతి గడియారాలు వాటిభాగాలు, రికార్డు ఛేంజర్ల భాగాలు, ఆటోమేటిక్ కెమికల్సు, ఫిలిం స్టూడియో పరికరాలు, చమురుబిడ్డి యంత్రాలు, విద్యుచ్ఛక్తితో పనిచేసే వ్యవసాయ యంత్రభాగాలుకూడా ఇప్పుడు దిగుమతి చేసుకోవచ్చు."

"గత 6 నెలలకాలంలో పూర్తిగా నిషేధించబడిన విదేశీమద్యంది గుమతి ఇప్పుడు అనుమతిస్తారు. వీటివిలువ మొదటి ఆరునెలలోను రు. 6 లేక రు. 7 లక్షలకు వుండవచ్చు" అని ప్రతినిధి తెలిపారు. ఇంకా ఇలా అన్నారు:

"చిన్న పరిశ్రమలకు మొదటి ఆరునెలలోను మరో రు. 1 కోటి లేదా అంతకుమించి విదేశీద్రవ్యాన్ని కేటాయించ దలచడం ఈ విధానంలో మరో ముఖ్యవిశేషం. గత 6 నెలలో ఏధించిన తీవ్రమయిన కోతల స్థానంలో ఈ రంగానికి ప్రత్యేకించిన విదేశీద్రవ్యం రు. 4½ కోట్లు మాత్రమే."

"దిగుమతి లైసెన్సులకు దరఖాస్తులు 1962-63 లో వలెనే వార్షిక ప్రాతిపదికపై పెట్టుకోవాలి. ఎంచేత విదేశీద్రవ్యాన్ని బట్టి వీలయినంతవరకు వార్షిక లైసెన్సు ఇస్తారు. షెడ్యూల్డు, నాన్-షెడ్యూల్డు రంగాలలో అనలయిన విని యోగదారుల అవసరాలను ప్రధానంగా తీరుస్తారు. ఈ వార్షిక లైసెన్సింగు గురించి వచ్చే 30 రోజులలో ఒక ప్రకటన వెలువడగలదు. నిరుటివలెనే వార్షిక లైసెన్సులోని మొదటి అర్ధభాగం మొదటి ఆరునెలలో ఉపయోగించుకోవాలి; లైసెన్సు రెండవభాగం తరువాత ఆరునెలలకాలంలో విలువ-షరతులకు లోబడి ఉపయోగించుకోవాలి. మిగతావాటి విషయంలో అవగా రసాయనాల వంటి వాటి దిగుమతులో 6 నెలలకు పనికివచ్చే లైసెన్సు లిస్తారు. తరువాత 6 నెలలకు కోతలకులోబడ ఇస్తారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమానికి తోడ్పడేందుకుగాను రబ్బరు సాధనాలకూ పెంచారు. మందులు కోటామాత్రం విరుటిస్థాయిలోనే వుంటాయి. వున్నకాలకు ఛేక్కోటాగాని నస్లిమెంటరీ లైసెన్సులుగాని విదేశీ ప్రచురణ సంస్థల సహకారంతో దేశంలో తిరిగి ప్రచురించే విదేశీటెక్టులకు వర్తించవు. దీనివల్ల విదేశీద్రవ్యం ఆదాయేగాక దేశీయముద్రణ పరిశ్రమకుకూడా కాస్త పనికల్పించినట్లవుతుంది.

లేబొరేటరీ సామగ్రి దిగుమతి అనలు వాడకందారులుచేసే దరఖాస్తులను పరిశీలిస్తారు.

డా॥ కోలాచల సీతారామయ్య

రష్యన్ పౌరుడైన ఆంధ్రుని స్వదేశాగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 రష్యాలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న ఆంధ్రుడు డా॥ కోలాచల సీతారామయ్య నేడు ఢిల్లీకి వచ్చారు. అయన 42 ఏండ్లుగా రష్యాలో వుంటున్నారు.

డా॥ సీతారామయ్య స్వగ్రామం ఉయ్యూరు. ఆయన అమెరికాలో విద్యాభ్యాసం చేసి 1931 లో రష్యాకు వెళ్లారు. 1936 లో రష్యన్ పౌరసత్వం పుచ్చుకున్నారు. రష్యాలో డాక్టరేటు పట్టాన్ని పొందారు. ప్రస్తుతం మాస్కోలోని ఆటోమొబైల్ పరిశోధనసంస్థ అధినేతగా వుంటున్నారు.

రష్యాలో ఆయన పెండ్లి చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు అడపిల్లలు.

డా॥ సీతారామయ్య అరువారాల పాటు భారత్‌లో గడుపుతారు. ఇందులో అధికభాగం ఉయ్యూరులో గడపాలని ఆయన అనుకుంటున్నారు.

మే 7 దాకా లోక్‌సభ పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 లోక్‌సభ బడ్జెట్ సమావేశం మే 7 దాకా పొడిగింపబడుతున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా నేడు లోక్‌సభలో ప్రకటించారు. రాజ్యసభ కూడా అందాకా జరుగుతుంది.

చైనా మాట నమ్మేవీల్లేదని దేశీయాంగమంత్రి విమర్శ

భారత్ పై పెకింగ్ సాగిస్తున్న దుష్ప్రచారానికి లాల్ బహదూర్ జబాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వారణాశి, ఏప్రిల్ 22: సరిహద్దు వివాదాన్ని స్నేహపూర్వకంగా పరిష్కరించుకునేందుకు ఢిల్లీ-పెకింగ్‌ల మధ్య సమాలోచనలు ప్రారంభం కావాలంటే కొలంబో సమావేశం ప్రతిపాదనలను చైనా నిర్నిబంధంగా ఆమోదించాలని దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి ఇక్కడ స్పష్టం చేశారు.

తమ సైనికదళాలు మెక్‌మాహన్ రేఖనుంచి 12½ మైళ్లు వెనక్కుతగ్గాయని, అదక్కలో విసైనికమండలం ఏర్పాటుచేశామని నేడేవడి చెబుతున్న చైనా, కొలంబో ప్రతిపాదనలను అమలు జరిపినట్లు వాదిస్తోందనికూడా ఆయన పేర్కొన్నారు.

"అది నిజమేఅయితే, కొలంబో ప్రతిపాదనలను ఏకమొత్తంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించడానికి చైనా ఎందుచేత సంకోచిస్తుంది?" అని శ్రీ శాస్త్రి ప్రశ్నించారు.

"అసలు సంగతి ఏమంటే కొలంబో ప్రతిపాదనలను చైనా నిజానికి అంగీకరించలేదు" అని ఆయన ఇక్కడ బహిరంగసభలో విశదం చేశారు.

సింహళ ప్రధాని కొలంబో ప్రతిపాదనలపై న్యూఢిల్లీకి ఒకరకంగాను, పెకింగ్‌కు మరొక రకంగాను వివరణలు ఇచ్చినట్లు చైనా ఆరోపించింది. సింహళ ప్రభుత్వం ఇందుకు నిరసన తెల్పినా, చైనా తన వ్యాఖ్యానాన్ని ప్రచారం చేసుకుంటూనే ఉన్నది.

భారతదేశంమీద మరొకసారి దాడి చేయబోమంటూ చైనా ఇచ్చిన హామీపట్ల దేశీయాంగమంత్రి హర్షం వెలిబుచ్చారు. "కానీ మన సరిహద్దుల సమీపాన చైనా చేస్తున్న సన్నాహాలను చూచి మీమనుకోవాలి?" అని ఆయన ప్రశ్నించారు.

"అసలోటూ, తదితరచోట్ల చైనా తన సైనికబలాలను కేంద్రీకరిస్తోంది. రోడ్లు నిర్మిస్తోంది. సైనికసామాగ్రి జరుపుతోంది. భారతదేశంతో వాణిజ్య సంబంధాలను అభివృద్ధి పరచుకునేందుకే ఈవన్నీ చేస్తోందనుకోలేము కదా!"

"భారతదేశాన్ని-విదేశీయుల దురాక్రమణనుంచి రక్షించడానికే ఈ సన్నాహాలన్నీ చేస్తున్నట్లు చైనా రేపు చెప్పినా చెప్పవచ్చు."

భారతదేశం సామ్రాజ్యవాదుల పంథా అనుసరిస్తోందంటూ చైనాచేసిన ఆరోపణ విషయం ప్రస్తావించి, ఇరుగుపొరుగు రాజ్యాలపట్ల చైనా అనుసరిస్తున్న వైఖరివిషయాన్ని అభివృద్ధి పరచుకుంటున్న పద్ధతినిబట్టి, ప్రపంచాధిపత్యం సాధించటమే దాని లక్ష్యంగా కనిపిస్తోందని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

భారతదేశానికి ఆతరదేశాలను ఆక్రమించాలన్న కోరికలేదని చెబుతూ, చైనా సైనికశక్తి వల్ల అగ్నేయ ఆసియాలోని పెక్కు చిన్న రాజ్యాల స్వాతంత్ర్యానికి ముప్పు ఏర్పడిందనీ ఆదేశాలు చైనాసూచి విధేయమైన భీతిలోనున్నాయనీ దేశీయాంగమంత్రిచెప్పారు.

భారతదేశంలో నిర్బంధింపబడిన చైనీయులను హింసించారంటూ చైనావాళ్లిచ్చిన కట్టుకథలను ప్రస్తావించి, వారికి (నిర్బంధంలో ఉన్న చైనీయులకు) కల్పించిన సదుపాయాలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంస్థ తాలూకా ప్రతినిధులు ప్రశంసించిందని తెల్పారు.

"నిర్బంధింపబడిన వారిలోకొందరు భారతదేశం విడిచి వెడతామన్నారు. మరికొందరు ఇక్కడే ఉండిపోతామన్నారు.

భారతీయ ఖైదీలవల్ల చైనీయుల ప్రవర్తన ఏమాత్రం సంతృప్తికరంగా లేదనీ, వారికి కనీస సదుపాయాలుకూడా లేవని పడుదలై వచ్చినవారు చెప్పారనీ శాస్త్రి తెల్పారు.

యుద్ధ ఖైదీలను మార్చేందుకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంస్థ తాలూకు బృందాలకి చైనా అనుమతి ఇవ్వలేదు.

భాషా సమస్య

అధికార భాషాసమస్యను ప్రస్తావించి, అది చాలా జటిలమైన సమస్యఅనీ, దానివిషయంలో జాగ్రత్తగా వ్యవహరించటం అవసరమనీ దేశీయాంగమంత్రి చెప్పారు.

"1965 తరువాతకూడా ఇంగ్లీషును అదనపుభాషగా ఉంచినందువల్ల హిందీకి వచ్చే నష్టమేమీలేదు. రాజ్యాంగంలో దానిస్థానం ఏమిటో నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు మేము చేస్తున్నదంతా రాజ్యాంగాన్ని అనుసరించే చేస్తున్నాం." అని ఆయన అన్నారు.

అన్నివిషయాలు జాగ్రత్తగా పరిశీలించిన మీదటే లోక్‌సభలో అధికారభాషా బిల్లును పెట్టటం జరిగిందనీ, మరికొంతకాలంపాటు ఇంగ్లీషును అదనపుభాషగా ఉంచాలని పార్లమెంటు ఉపసంఘం సిఫారసు చేసిందనీ చెప్పారు.

హిందీ వాడుకలోలేని ప్రాంతాలలో అభాషను బలవంతంగా రుద్దటం జరగదని దేశీయాంగమంత్రి హామీ ఇచ్చారు. ఓర్పు, సహనం అలవర్చుకోవలసిందని హిందీ వాడుకలో ఉన్న ప్రాంతాలవారికి విజ్ఞప్తి చేశారు.

మలేసియా సమాఖ్య సమస్య

శ్రీ క్రేన్ చాంట్రి

మలయా, సింగపూరు, బ్రిటిష్ బోర్నియో రాజ్యాలతో ఏర్పాటుచేయబడిన మలేసియా సమాఖ్యకు అన్నివిధాలు అరిగినట్టు సులోక ఏడాదిలోగా సమాఖ్య అవతరించనున్నట్టు గత సెప్టెంబరులోనే కనబడింది. ఉత్తర బోర్నియోలోని బ్రూనై సమాఖ్యలో చేరే సమస్య మాత్రమే అప్పటికి మిగిలియున్నది. చమురు సమృద్ధిగా ఉన్న ఈ చిన్న రాజ్యం బ్రిటన్ రక్షణ క్రింద ఉన్నది. గత డిశంబరులో బ్రూనైలో సుల్తాను మీద పూర్తి తిరుగుబాటు జరిగింది. అందుకు కారణం సుల్తాను బ్రూనైను మలేసియా సమాఖ్యలో చేర్చాలనే ఉద్దేశంలో ఉన్నారు. ఈ తిరుగుబాటుకు రయాత్ రైతు పార్టీ నాయకుడు శ్రీ ఎ. ఎం. అజహరి నడిపించారు. దేశాన్ని ప్రజాస్వామిక రాజ్యంగా రూపొందించటంలో సుల్తానుకు సాయపడదలచిన వ్యక్తి వీరు. కానైతే వీరు సారవక్, ఉత్తర బోర్నియో, బ్రూనైలతో ఒక చిన్న సమాఖ్య ఏర్పాటు కావాలని దాని బహుశా సుల్తాను పాలకునిగాను తాము ప్రధాని గాను ఉండవచ్చునని ఆశించారు.

బ్రూనై విప్లవం

బ్రూనై ప్రభుత్వాన్ని ఆధునికం చేయటానికి సుల్తాను మలయన్లకు ఉద్యోగాలిచ్చారు. రయాత్ పార్టీకి పెద్దోళ్లున్నా వారి మీద ద్వేషం రగులుకుంటున్నది. తత్ఫలితంగా 1961లో సంఘర్షణలు చెలరేగాయి. మలయా నాయకత్వంలో ఉండే మలేసియా సమాఖ్యలో బ్రూనై చేరటానికి వ్యతిరిక్తత క్రమంగా పెరుగుతూ వచ్చింది. గత ఆగస్టులో బ్రూనైలో తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఆ తరుణంలో మలేసియా సమాఖ్య పేరిట మలయాతో బ్రూనైను ఎట్టి సంబంధం పెట్టుకోనియమని ఎలుగెత్తి చాటుతూ శ్రీ అజహరి వారి పార్టీ ఎన్నుకోబడిన ప్రతి స్థానాన్ని గెలుచుకున్నారు. ప్రధాన పదవులను కైవశం చేసుకోవటానికి బ్రూనై లైసెన్సదార తెచ్చి పెట్టే ఆస్తిని కొంకర్యం చేయటానికి మలయన్లు బ్రూనైకు రాగోరుతున్నారని ఈ పార్టీ బ్రూనై ప్రజలకు నమ్మకం కల్గించింది. బ్రూనైను మలేసియాలో చేర్చాలని సుల్తాను పట్టుదల వహించినట్టు స్పష్టం కావటంతో శ్రీ అజహరి మనిలాకు వెళ్లి డిశంబరు 8 వ తేదీన తిరుగుబాటును లేవదీశారు.

బ్రూనై తిరుగుబాటు పూర్తిగా విఫలమయ్యింది. సుల్తానుకు ప్రజలలో ఎంతటి వలుకుబడి ఉన్నదంటే వారు నిరపాయంగా ఒక పోలీసు స్టేషనుకు వెళ్లి బ్రిటిష్‌వారి సహాయాన్ని పిలువనంపగల్గారు. ఏమైనప్పటికీ 2000 మంది బ్రూనై ప్రజలు ఆయుధాలతో సంఘర్షణకు దిగారు. ఈ తిరుగుబాటునుకు అణచటానికి 3000 మంది, బ్రిటిష్ సేనలు కావలసి వచ్చింది. బ్రిటిష్ సేనలో 7 గురు మరణించారు. 20 మంది గాయపడ్డారు. విప్లవకారుల్లో 50 మంది మరణించారు. మొత్తం అరెస్టయినవారు సుమారు 1000 మంది. వేలాది మంది తిరుగుబాటుదార్లు అడవుల్లోనికి పారిపోయారు. డిశంబరు 20 వ తేదీన బ్రూనై సుల్తాను 1959 రాజ్యాంగాన్ని తాత్కాలికంగా ఉపసంహరించి అత్యవసర పరిస్థితి సంఘాన్ని నియమించారు.

మలేసియాలో బ్రూనై చేరిక సమస్యను గురించి ఈ విప్లవం లేవటంతో మలేసియా పథకం అంతర్జాతీయ రాజకీయ సమస్యగా తయారయింది. బ్రూనై, ఉత్తర బోర్నియో సారవక్ అధికభాగం ఇండోనీషియాకు చెందిన ఒక ద్వీపంలో ఉన్నాయి. అదినుంచీ ఇండోనీషియా అధ్యక్షుడు, శ్రీ సుకర్నో అస్పష్టమైన వదార్లోనే అయినప్పటికీ బ్రూనై విప్లవానికి సహాయపడవలసిందిగా ఇండోనీషియన్లకు విజ్ఞప్తిచేస్తూ వచ్చారు.

ఇండోనీషియా వ్యతిరిక్తత

బ్రూనై తిరుగుబాటుదార్లలో పెక్కుమంది పొరుగు ఇండోనీషియా బ్రూనై వద్ద నుండి శిక్షణ పొందారు. ఇండోనీషియా నాయకులు మలేసియా సమాఖ్య ఏర్పాటుకు పూర్తిగా వ్యతిరేకులై ఉన్నారు. సమాఖ్య ఏర్పడితే అది నష్టపడం ప్రకారం బ్రిటిష్ సైనిక రక్షణ క్రింద ఉంటుంది కాపున మలేసియా బోర్నియోను కొత్తరకం వలసగా తయారు చేస్తుందని, రెండవది మలేసియాలో చేర్చనున్న బ్రూనై, బ్రిటిష్ వలసలు పారవక్, ఉత్తర బోర్నియోల ప్రజలకు రిఫరెండం లేకుండా స్వయం నిర్ణయాధికారాన్ని యివ్వాలని కోరటం ఆసియా వాసులు, ఇండోనీషియన్ ధర్మమని, మూడవది 1958, 1961 ల్లో లేచిన సుకర్నో వ్యతిరేక విప్లవానికి సహాయపడిన మలయా ప్రభుత్వం ఇండోనీషియాకు ప్రమాదకరంగా ఉన్న సంగతి విశదమయ్యిందని వారు వాదిస్తున్నారు. ఈ కారణాలన్నీ కొంతవరకు అసంతుంజసంగా ఉన్నాయి. ఉత్తర బోర్నియోలో బ్రిటి? వలస పాలనకు డా. సుకర్నోఎటువంటి వంటి అభ్యంతరాన్ని చూపలేదు. 'స్వయం నిర్ణయాధికారం' విషయంలో వారికున్న అసక్తి పశ్చిమ న్యూగినీ పాపువాన్ల విషయంలో కానరాలేదు. 9 కోట్ల మంది జనాభాకల ఇండోనీషియాను 70 లక్షల మంది జనాభా కల మలయా అణగద్రొక్కుతుందని వారు నిజంగా భయపడుతున్నారంటే అది నమ్మరాని విషయం.

అయితే వారు మలయా, సింగపూర్ ప్రభుత్వాలను ద్వేషించటానికి ఒక కారణం ఉన్నది. సుమత్రా, సెలెబస్ దీవులను స్థావరం చేసుకున్న సుకర్నో వ్యతిరేక తిరుగుబాటు దార్లు సింగపూరు, మలయాలలో బ్రహ్మాండమైన వ్యాపారం పెంచి ఆ వచ్చిన డబ్బుతో ఆయుధాలను కొన్నారు. డా. సుమత్రో, తదితర ఇండోనీషియా తిరుగుబాటు నాయకులకు మలయా రాజకీయ రక్షణ నివ్వటం పూర్తిగా చట్టబద్ధమైన కార్యమే. కాని మలయా ప్రధాని, శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ వారందించిన సూచనలను పట్టుకుని 'దేశాన్ని పాలించటంలో అసమర్థులు' అని ఇండోనీషియా నాయకులను విమర్శించారు. ప్రత్యక్ష దురాక్రమణను జరుపకుండా మలయాను లొంగదీయటానికి శ్రీ సుకర్నోకు అనంత పౌరుష్యం ఉన్నది. ఉత్తర బోర్నియో రాజ్యాలోని మలేసియా వ్యతిరేక గెరిల్లాలకు వారు ఇండోనీషియా బోర్నియోలో స్థావరాలను ఏర్పాటు చేయగలరు. మలేసియాకు, బ్రిటన్ సైనిక రక్షణ క్రింద వచ్చే మలేసియా రాజ్యాలకు బోర్నియోను నిరంతరం సమరం సాగే సమస్యాక్షేత్రంగా వారు తయారు చేయగలరు. సుకర్నో రాజకీయ సహాయానికి సదా ఎవరిమీద అధికంగా ఆధారపడి ఉంటారో ఆ 20 లక్షల మంది! ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీకి అంతకన్నా ఆనందదాయకమైన విషయం మరొకటి ఉండబోదు.

అయితే శ్రీ సుకర్నో ఈ మార్గం త్రొక్కకుండా అవుతున్నది ఒకటి ఉన్నది. అది వారు మల్లయుద్ధం, ఇండోనీషియన్ల సమరం అన్నదంతరువుల పద్ధ జరిగే యుద్ధం వంటిదని గ్రహించటమే. అందువల్ల ఇటువంటి సంఘర్షణను లేవదీయటానికి ఇండోనీషియా ప్రజలను రెచ్చగొట్టటం కష్టసాధ్యం. అదీగాక గత శతాబ్దంలో ఇండోనీషియా వేసుకున్న పథకాలు ఫలించకపోగా అర్థికరంగం దెబ్బతిన్నది. ఇటీవలి మాసాల్లో అటు అర్థిక దుస్థితిని గూర్చి నిరసన ప్రదర్శనలు జరిగాయి. అందువల్ల (శ్రీ సుకర్నో ఇప్పుడు నూతన సప్తవర్ష ప్రణాళికను గురించి బహుశా ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ ఉండవచ్చును. ఈ ప్రదర్శనలు తెలియచేయటం ప్రారంభించారు. పెట్టుబడి అవసరం. మూడవది, ఇండోనీషియా ప్రభుత్వం చాల మేరకు రష్యా అయుధ సహాయంపై ఆధారపడి ఉన్నది. మూడు వెలలో జకార్తాను సందర్శించినప్పుడు మార్షల్ మరిషాల్స్కై మలేసియా సమాఖ్య ఏర్పడకుండా యుద్ధానికి దిగవలసిందిగా శ్రీ సుకర్నోకు ప్రోత్సాహం యిచ్చారనటం ఏవిధంగానూ నిజమని తేలలేదు. ఈ తరుణంలో ఆసియాలో పరిమితంగా బోక్యం కల్గించుకొని కొత్త యుద్ధాన్ని తీసుకురావటం రష్యా ప్రభుత్వానికి సచ్చుకపోవచ్చును.

శిఖరాగ్ర సమావేశం

ఏ సందర్భ మేలా ఉన్నా మలయా, బ్రిటిష్ ప్రభుత్వాలు ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మలేసియా సమాఖ్యను నెలకొల్పటానికి కృతనిశ్చయం దాల్చాయి. ఫిలిపైన్సులో బ్రిటన్, మలయా, సారవక్, ఉత్తర బోర్నియో ప్రతినిధులతో కూడిన లాన్స్ జాన్ కమిటీ మలయా ఏలుబడిచేసే అవకాశం లేకుండా ఆ రెండు బోర్నియో రాజ్యాలకు చేయవలసిన రక్షణ విషయంలో అంగీకారానికి వచ్చింది. ఈ సమ్మతం క్రింద ఉత్తర బోర్నియో, సారవక్ ఎవరూ వలస రాకుండా చేసుకోవచ్చును. రాజ్యానికి, హైకోర్టులకు స్వంత అధినేతలను నియమించుకోవచ్చును. స్వంత విద్యా వ్యవస్థ ప్రభుత్వోద్యోగాల విషయంలో ఏ దేశానికాదేశమే అధిపత్యం వహిస్తుంది. ఇంగ్లీషును 10 ఏళ్లపాటు అధికార భాషగా ఉంచాలి. దేశ మతా లేవీ ఉండరాదు. బ్రూనై సుల్తాను తమ రాజ్యానికి ఆర్థికంగా ప్రత్యేక సదుపాయాల నివ్వాలని కోరుతున్నారు. బ్రూనై తైల వ్యాపారంవల్ల లభించే సంపద ద్వారా పొందే సాంఘిక సంక్షేమ ప్రయోజనాలు బ్రూనైకు దక్కాలని సుల్తాను కోరుతున్నారు. డిశంబరులో బ్రూనైలో విప్లవం లేచినప్పటికీ ఈ రక్షణలను కల్పిస్తే (వారికీ రక్షణలను తప్పక యిస్తారు) మలేసియాలో బ్రూనైను చేర్చటానికి వారికి యిష్టంగానే ఉన్నది. ఈ నిర్ణయానికి వారు వచ్చారంటే వారిపై మళయా ప్రధాని, శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ ప్రభావం విపరీతంగా పడటమే కారణం.

ఈ ఏడాది మలేసియాను నెలకొల్పటానికి క్రమంగా ఏర్పాట్లను చేస్తున్నప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం అంతకన్నా మెరుగగా మలయా ప్రభుత్వం రాజకీయ చతురతను చూపి శ్రీ సుకర్నోతో దౌత్యం నెరపి వ్యవహారాన్ని సానుకూల పరచటానికి ప్రయత్నించారు. మార్చి 15 వ తేదీన అంతవరకు సుకర్నో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వచ్చిన శ్రీ తుంకు జాణీ మార్చి మలేసియా ద్వారా ఇండోనీషియాను త్రొక్కిపెట్టటానికి ప్రయత్నించబోమని హామీనిస్తూ ప్రసిద్ధపరచేశారు. కొంతకాలం రాయబారాలు జరిగాక ఏప్రిల్ దిన చేయటంకన్నా ఎక్కువగా చేసేదేమీ ఉండదు.

అయితే ఈ నెల మనిలా శిఖరాగ్ర సమావేశంలో యూరోపియన్ల పాలనను తొలగించుకున్న దక్షిణాసియా రాజ్యాలు మూడూ—మలయా, ఇండోనీషియా, ఫిలిప్పీన్స్ తమ సుస్థిరతను, విదేశీపాలను మరచిపోయి కలిసిమెలిసి జీవించే ప్రాతిపదికపై ఆధారపడి ఉన్న ఎటువంటి నష్టందానికైనా రావటం పిన దౌత్యకార్యకలాపాలవల్ల, మార్చి 8 వ చిరకాల భవిష్యత్తుకుమళ్ళాం. [పారం నర్సీ.5]

లేఖలు

సహకార సంఘాల సిబ్బంది కడగండ్లు

ఆర్యా, ఆంధ్రవదేశంలో వలురకము-యిన సహకారసంస్థలు పనిచేయుచున్నవి. వీటిలో వేలసిబ్బంది పనిచేయుచున్నారు. ఈ సంస్థలు సహకార బ్యాంకులు, భూమితనఖా బ్యాంకులు చేనేత సంఘములు, బిల్డింగు సొసైటీలు, పీరు సారుదల సంఘములు, స్

"దేశరక్షణకు రక్తదానం చేయండి"

శ్రీకాకుళం, విశాఖజిల్లాల పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 22: దేశ రక్షణ నిధికి ప్రజలు ఉదారంగా రక్తదానం చేయండి. ఆర్థిక శాఖ దశాబ్దాలు వేయండి. దేశం క్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్నది. ప్రధాని నెహ్రూ చాలా కాలం క్రితమే చెప్పారు. అని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య విశాఖ, శ్రీకాకుళం జిల్లాల పర్యటనలో ప్రజల నుద్బోధించారు.

కులము, మతము, వర్గాలు కాంగ్రెసు ప్రజలలో విభేదాలు రెచ్చగొట్టకుండా వుండటము రాష్ట్రప్రయోజనాలకు కర వ్యమని, కులమత, పాంత రాష్ట్రాలనే భావాలను ప్రజలు మరింత సమైక్యంగా వుండటము యిప్పుడు అవసరమని కేంద్ర రక్షణశాఖలో ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య హెచ్చరించారు.

ఈనెల 15 నుండి 19 వరకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించారు. కాంగ్రెసుఅధ్యక్షులవెంట కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు వున్నారు.

శ్రీకాకుళంలో పెనలగురు కాంగ్రెసు శాయకులను, 2000 మంది కాంగ్రెసువాదుల సమక్షంలో అంగీకరించిన టీపులో ఊరేగింపుగా శ్రీ రామకృష్ణాథియేటర్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడ జరిగినసభకు శ్రీ పద్మావతి జనవరాజు అధ్యక్షత వహించారు. చర్మశ్రీ ముట్నూరి రామారావు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నడజీవయ్యకు, కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యకు పౌరసన్మానపత్రము, స్వాగతపత్రాలను సమర్పించారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్. దాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యాన్ని విలబెట్టుకోవడం, ఆర్థికస్వాతంత్ర్యాన్ని సాధించడం అవ్వడు ప్రతిఒక్కరి పని అన్నారు. శ్రీయుతులు పెమ్మరాజు వెంకట్రావు, లొక్కం లక్ష్మీనరసింహుడు, వల్లూరి బసవరాజగార్లు, శ్రీ సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్యగార్లు దేశసేవను ప్రస్తుతించారు.

శ్రీ రఘురామయ్య పౌరసన్మానానికి సమాధానమిస్తూ, శ్రీ సంజీవయ్య సంజీవిని తెచ్చి, చిరకాల ప్రజలలో దేశసేవాభిలాషను నాన్ని జాగృతం చేశారన్నారు.

శ్రీ నడజీవయ్య పౌరసన్మానానికి సమాధానమిచ్చుతూ, మన పెద్దలైన కాంగ్రెసు వాదులు గొప్ప త్యాగాలు చేసి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం అవసరమన్నారు. గత 16 సంవత్సరాలలో కాంగ్రెసు చేసిన కృషిని వివరించారు. భారత్ ప్రగతిపథాన సాధిస్తున్న సమగ్రాభివృద్ధినిగురించి, ఒకప్పుడు నిజమైన మిత్రదేశమనుకొన్న చైనా యిప్పుడు మనకు శత్రువుగా మారి దురాక్రమణకు ఒడిగట్టడం, గుడుకు దేశకోసం ఎంతటి త్యాగమైనా చేసేందుకు సిద్ధంగా వుండాలని ప్రతి భారతీయుడు దృఢనిశ్చయంతో ప్రతిజ్ఞ బూనాలన్నారు. శ్రీ బి. రాజగోపాలరావు (ఎం. సి) తదితరులు సమర్పణ చేశారు.

పై సభకు వరంగల్ శ్రీ వెంకటరావు, ప్రముఖులు శ్రీ సిరి ఆప్పారావుపంతులు, శ్రీ వి. వెంకటరామయ్యతరావు, శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ అబిలాషాయుడుగారు సాగతం పలికారు. శ్రీ ఉపాధ్యాయులు శ్రీ రామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ గంధి వేంకటరమణయ్య భాగు వందనసమర్పణ చేశారు.

18 వ తేదీన కాంగ్రెసుఅధ్యక్షులు విజయవాడలో రాగానే వారికి రహదారి బంగళావద్ద పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్యం, ఆర్. డి. ఓ. శ్రీ ని. ఎస్. రామనారాయణ్, తహసిల్దార్ శ్రీ పి. వీరభద్రస్వామి మున్సిపల్ కమిషనర్ శ్రీ అహ్మద్, ఛైర్మన్ శ్రీ అప్పన్నదొర మొదలైన అధికార అనధికారులు ఘనస్వాగత మిచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్యగారలకు పౌరసన్మానపత్రం శ్రీ వంజీవయ్య, శ్రీ పెమ్మరాజు వెంకట్రావు గారు, అవ్యసించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా. వి. ఎల్. వారయణ శ్రీ సంజీవయ్య ప్రభృతులకు తేనీటివిందు నివ్వడం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మేరెన్ ఇంజనీరింగ్, వౌకా నిర్మాణ కోర్సుల పారంభానికై విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లిలో బ్యాండు వాద్యములతో శ్రీ సంజీవయ్య ప్రభృతులను ఊరేగించారు. శ్రీ సంజీవయ్యకు వివిధ సంఘాలవారు పౌరసన్మానపత్రాలు సమర్పిస్తూ, పేదలపై శ్రద్ధ కనబరచాలని తొలంచేలా చేయాలని కోరారు. లింగపూర్తిపాలెం పట్టణ కాంగ్రెసు సంఘం ఆధ్వర్యమున జరిగిన సభలో మాట్లాడుతూ, యీనాటి పరిస్థితులలో ప్రభుత్వ విధానాలవల్ల కొందరికి నష్టకష్టాలు కలుగవచ్చునని, వాటన్నిటిని దేశానికి చేస్తున్న త్యాగముగా భావించాలని కాంగ్రెసు అధ్యక్షులు ఉద్బోధించారు. పట్టణ కాంగ్రెసు కార్యాలయముపద్ద శ్రీ సంజీవయ్య ప్రభృతులకు శ్రీ వేల్పుల రామారావు స్వాగతం చెప్పారు. పలకు శ్రీ ఉప్పుల శ్రీర



తిరుపతిలో పశువైద్యకళాశాలకు నిర్మించిన భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈనెల 14-న ప్రారంభోత్సవం చేశారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డిరూడ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

పరదేశ భక్తులకు కారాగారమే గతి

చైనావర్గం కమ్యూనిస్టులపై లాల్ బహదూర్ నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక విలేఖరి) వారణాసి, ఏప్రిల్ 22

చైనాకు అనుకూలురైన కమ్యూనిస్టులు దేశం విడిచిపెట్టి పోవాలి, లేదా బందిఖానాలో వుండాలి, మాతృదేశంమీద కంటే మరో దేశంమీద మమకారంగలవారికి మరి నేరుమార్గం లేదు అని దేశీయ వ్యవహారాలమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

శ్రీ లాల్ బహదూర్ నేడు ఇక్కడ ఒక సభలో ఉపన్యసిస్తూ ఇంకా ఇట్లా అన్నారు చైనా, భారతదేశాన్ని, అంటే దురాక్రమణ చేసినదాని, దానికి గురి అయిన వారిని సమప్రాయంలోచూసే కమ్యూనిస్టులు కారాగారాల్లోనే వుండక తప్పదు. ఎందుచేతనంటే వారు ద్వేషదోషాలు. చైనాకు అనుకూలంగా వుండటం అనేది వారికి పట్టిన మానసిక రోగ్యం. వారిమాట లెప్పుడూ పెకింగ్‌మీదే వుంటాయి. చైనా దురాక్రమణ జరపలేదనీ, తప్పంతా మనదేనని వారి ప్రచారం. అంతే కాదు. చైనా మనదేశంలో విప్లవం తీసుకు వచ్చి ప్రజలకు విముక్తి కలిగిస్తుందనే వరకూకూడా వారు వెళ్ళారు. వీరి మెదళ్ళు ఇట్లా ఎందుకు పనిచేస్తున్నాయో పరిశీలించటం మంచిదనుకొంటాను. వీళ్ళకు కైదులో వుంచకంటే వీళ్ళ ఆస్తులకు వదిలేస్తే మంచిదేమ అనిపిస్తోంది.

దక్షణబిందధనలను అనుసరించి ఇటువంటి వారిపైన మాత్రమే చర్య తీసుకొన్నాము. ఇంకెవరిపైనా చర్య తీసుకోలేదు.

రెండురకాల హోంగార్డులు

హోంగార్డు దళాలను స్థిరంగా వుంచేందుకు నిశ్చయించారట. ఇవి రెండురకాలుగా వుంటాయి. ఒకరకానికి పూర్తి సైనికర్తీదు ప్రస్తుతమవుతుంది. రెండవరకానికి కొంచెం తక్కువ తర్ఫీదుఇస్తారు. ఈ దళాలలో చేరటానికి ప్రజలు తహతహ చూపుతున్నారు. రక్షణకార్యాలలో మొత్తంమీద ప్రజలు చూపుతున్న ఉత్సాహం చాలా ప్రశంసనీయం, అని శ్రీ లాల్‌బహదూర్ ఇటీవలే శిక్షణ బడసిన నియ్యమంది హోంగార్డుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

మనసేనకు అత్యధునాతనమైన ఆయుధాలను అమర్చుకోవాలనీ, వాటిని దేశంలోనే తయారు చేసుకొనటానికి ఏర్పాట్లు జరగాలనీ, అంతవరకూ స్నేహరాజ్యాలనుంచి తెప్పించుకొని చైనా ముట్టడిని ప్రతిఘటించటానికి సన్నద్ధం కావాలనీ ఆయన అన్నారు. దేశం అహింసాసిద్ధాంతాన్ని అవలంబించిందంటే అర్థం పిరికి వెదవతనం మా పుట్టుకతనిది కాదనీ, స్వేచ్ఛాప్రాప్తంత్రాలే పరిస్థితులే సమయం వచ్చినప్పుడు తప్పక ఆయుధాలు ధరించి, పోరాడి విజయాన్ని చేపట్టగలదనీ ఆయన అన్నారు.

అస్సాంకు వరద నిరోధక మండలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : అస్సాంకు ఉన్న అధికారంగల వరదనిరోధక మండలిని నియమిస్తున్నారు.

అస్సాం ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా ఉండే ఈ మండలి, రాష్ట్రంలోని వివిధరంగాల వరద నిరోధకచర్యలను సమన్వయించి అజమాయిషీ చేస్తుంది.

రాజ్యసభలో థామస్ సంస్మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 క్రిందటివారంలో మరణించిన రాజ్యసభ సభ్యుడు, శ్రీ థామస్ శ్రీనివాసన్ సంస్మరణార్థం రాజ్యసభ నేడు ఒక నిమిషంసేపు మౌనం పాటించింది.

సభాపతి, డా. జకీర్ హుసేన్ శ్రీ శ్రీనివాసన్ విద్యావేత్త, సద్గుణవంతుడు అనికీర్తించారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty Street. Madras-1 Editor S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad; 42703

ప్రొఫెసర్ కబీర్‌పై బర్గీ ఆరోపణలు

లోక్‌సభలో మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : జాతీయ ఫిజికల్ లేబొరేటరీనుంచి ఖరీదు ఇవ్వకుండా బాటరీ ఫంకాను సంగ్రహించినట్లు తనమీద వచ్చిన ఆరోపణలను కేంద్ర శాస్త్రీయ పరిశోధనశాఖామాత్యులు శ్రీ హుమాయూన్ కబీర్ నేడు ఖండించి తిరస్కరించారు.

ఆడిటర్లు తనకు సంబంధించినదానిపట్ల ఎటువంటి అభ్యంతరాలు చెప్పి వుండగలదని గూడా ఆయన అన్నారు.

లోక్‌సభలో మార్చి 23 న శ్రీ మణిరాం బర్గీ చేసిన ఆరోపణలకు సమాధానంగా శ్రీ కబీర్ నేడు ఈ ప్రకటన చేశారు. శ్రీ బర్గీ తనవద్ద ఆరోపణ అభ్యంతరంయొక్క ఫోటో ప్రతిగూడా వున్నదన్నారు. ఆటువంటి అభ్యంతరమే లేనప్పుడు, ఆ ప్రతి వుండటం ఎట్లా సాధ్యం అని శ్రీ కబీర్ నేడు ప్రశ్నించారు.

ఈ ప్రకటనను శ్రీ కబీర్ చేసిన సందర్భంలో శ్రీ బర్గీ సభలో లేరు.

శ్రీ బర్గీ నిరాధారమైన ఆరోపణలు చేశారని, బాటరీ వ్యవహారంలో ఏమి జరిగిందో తెలియక పోవడంవల్ల అయన ఆ ఆరోపణలు చేసి వుంటారని ఆయన అన్నారు. "ఇది 1960 నాటి సంగతి. అప్పుడు కొంతమంది మిత్రులు నాకారుచేసుకొని, ఆ లేబొరేటరీలనుచూడడానికి పోయారు. వారు తిరిగివస్తూ వుండగా కారు పాడైంది అప్పుడు ఆ లేబొరేటరీ వారు మరమ్మతుకు అయ్యే ఖర్చులు బిల్లుచేసి, కారును బాగుచేసి యిచ్చారు." ఆ బిల్లు 1960 నవంబరు 22 న లేబొరేటరీవారు పంపించారు. చెక్కు ద్వారా బిల్లు చెల్లించబడింది. 1961 జనవరిలో రసీదుగూడా వచ్చింది" అన్నారు.

సబ్రీ పెకింగ్‌యాత్ర

టైమ్స్‌ఆఫ్ సిలోన్ వ్యాఖ్యానం

కొలంబో, ఏప్రిల్ 22. అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీసబ్రీ పెకింగ్‌యాత్ర సమయమయ్యేసరికి ఎక్కడా కన్పించదని 'టైమ్స్ ఆఫ్ సిలోన్' పత్రిక నేడు ఒక సంపాదకీయం వ్రాసింది.

ఢిల్లీతో వ్యవహారంలో ఆయనకు ఎటువంటి ఇబ్బంది వుండదని, పున్న ప్రతిబంధకం అంతా పెకింగ్‌తోనే వున్నదనిగూడా ఈ పత్రిక వ్రాసింది.

ఈ పత్రిక ఇంకా ఇట్లా వ్రాసింది. 'అదృష్టవశాత్తూ భారతదేశానికి సహాయం చేసే మిత్రులు వున్నారు. చైనా ఇంకో దండయాత్రచేస్తే వారు భారత్‌కు అండగా వస్తారు.''

చలనచిత్ర బహుమతి గృహీతలకు రెడ్డి విందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : చలనచిత్ర బహుమతి గృహీతలగౌరవార్థం రేడియో, సమాచారశాఖలమంత్రి, డా. బి. గోపాలరెడ్డి నేటి సాయంత్రం విందు జరిపారు.

విందుకు హాజరైన నటీమణుల్లో శ్రీమతులు మీనాకుమారి, జజీన్‌జరీల్, సావిత్రి, దేవిక, భానుమతి ఉన్నారు.

కేంద్ర విద్యామంత్రి డా. శ్రీ మాలి, రేడియో, సమాచారశాఖల సహాయమంత్రి, శ్రీ శ్యాంనాథ్ కూడా విందులో పాల్గొన్నారు.

ఉదయం శ్రీమతి మీనాకుమారి రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

శ్రీమతులు సావిత్రి, దేవిక, భానుమతి కూడా రాష్ట్రపతిని కలుసుకున్నారు.

నైజీరియాసమాఖ్య హైకమీషనర్ శ్రీ బి. సి. ఐ. ఒబాంగే శనివారంనాడు మద్రాసుగవర్నరు శ్రీ మేథీని కలుసుకుని ఆల్పాహారవిందు ఆరగించారు. మద్రాసు రావడం ఆయనకు ఇదే ప్రథమం. నైజీరియా హైకమీషన్ గత అక్టోబరులోనే ఏర్పాటయింది. శ్రీ ఒబాంగే ఇచటి వైద్య ఇంజనీరింగు కళాశాలలు, పారిశ్రామికవాడ, వి. టి. ఐ. మొదలగునవి సందర్శించారు.

భారత సరుకుల ఎగుమతి సమస్యలు

విదేశీ మార్కెట్ల పరిశీలన: మద్రాస్ మంత్రి వెంకట్రామన్ సూచన

మదరాసు, ఏప్రిల్ 22 : విదేశీ విపణులలో మనసరుకులు బాగా అమ్మకంకావాలంటే, యితరదేశాల పరంతో పోల్చినప్పుడు మనధరలు కొంతవరకు తక్కువగా ఉండటం అవసరమని మదరాస్ పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, నిన్నసాయంత్రం యిక్కడ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు త్రైమాసిక ఆర్థిక సమీక్షను (క్వార్టర్లీ రివ్యూ) విడుదలచేస్తూ విశదంచేశారు. విదేశ వ్యాపారంలో ధరలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయని చెప్పుతూ మొత్తంమీ చౌక ధరలకు ఆమ్మటానికి మనమువీలే ఒకటి చేయాలన్నారు.

ఉత్పత్తిఖర్చును న్యాయమైన ఒక పరిమితి దాటిపోకుండా చూడటం, సరుకు నాణ్యాన్ని వృద్ధిపరచటం, మన విదేశీ వ్యాపారాన్ని ఒక వ్యవస్థీకృత దృక్పథంతో పరిశీలించటం, యీ మొదలైన మరికొన్నిచర్యలను మంత్రి సూచించారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు ముఖ్యంగా వ్యాపారం చేస్తున్న ఆగ్నేయాసియా దేశాలు ప్రస్తావించి, యీ దేశాలలో భారత వ్యాపారం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదన్నారు. భారతదేశంనుంచి సరుకు ఎగుమతిచేయగోరే దేశాల్లో మార్కెట్ గోరణి ధరలు ఉండడం స్థితిగతులనుబట్టి విదేశవ్యాపారం జయప్రదం కావటం ఆధారపడి ఉంటుందన్నారు. భారత ఎగుమతులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి శాస్త్రీయ దృక్పథం అవసరమనీ, నిపుణసమీక్ష గూడా యిందుకు బాగా తోడ్పడుతుందనీ శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

మాదిరులకు (శాంపిల్స్) అనుగుణంగాసరుకు సప్లయిచేసినప్పుడేవ్యాపారంలో పేరుప్రతిష్ఠలదక్కుతాయని నొక్కివక్కాణించారు.

ఈ సమీక్షా ప్రచురణ ఉత్తర పద్దతిలో తయారైందనీ ముందు సంచికలుగూడా ఇదే ప్రమాణంలో ఉంటాయనే అశిస్తున్నానని మంత్రి తెలిపారు.

బ్యాంకు డైరెక్టర్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ యం. సి. టి. మత్యు, మంత్రితో తదితర ఆహూతులకు ప్రారంభంలో స్వాగతం చెపుతూ యీ సమీక్ష యితర ఉత్తరాది బ్యాంకులలో పోల్చి చూచినప్పుడు ఎందునా తీసిపోదన్నారు.

నిర్మాణాత్మకమైన యోచనకు యీ విధమైన సమీక్ష దోహదం కలిగిస్తుందని చెప్పారు.

బ్యాంకు డైరెక్టరు శ్రీ వి. యస్. నటరాజమొదలియార్ వందనసమర్పణతో సభ ముగిసింది.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు సమీక్ష

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, 1963 ఏప్రిల్ నుంచి కొత్తగా త్రైమాసిక ఆర్థిక సమీక్షను ప్రారంభించింది. ఈ సమీక్షా సంచికలు. భారత, ఆగ్నేయాసియా దేశాల ఆర్థిక పరిస్థితు. పరిశీలనకు ఉద్దేశించబడ్డాయి. ఈ ప్రాంతాల ఆర్థిక సహకారానికు సంబంధించిన ప్రత్యేక విషయాలను గురించి ప్రతి సంచికలోను ప్రత్యేక వ్యాసాలు ఉంటాయి. సింహళము, హాంకాంగ్, మలయా సింగపూర్ తాయ్‌లాండ్. భారతదేశాల్లో ప్రదానసగరాల్లోను. పట్టణాల్లోను బ్రాంచీలు ఉన్నందువల్ల అలాంటి పరిశీలన కొనసాగించటానికి యీ బ్యాంకు అన్ని విధాల తగి ఉంది. ప్రపంచం అంతటాగల యీ బ్యాంకు ఖాతాదారులు, కరెస్పాండెంట్లు, భారత గ్నేయాసియా దేశాల ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకోటానికి యీ సమీక్ష బాగా తోడ్పడగలదని భావించ బడుతున్నది.

ఈ ప్రారంభ సంచికలో 1. భారత విదేశ వ్యాపారానికి సంబంధించిన కొన్ని అంశాలు, 2. మలయా సమాఖ్య ఒక ఆర్థిక సమీక్షలను గురించిన వ్యాసాలున్నాయి.

స్వంతగ్రామాలకు నిఫా కాందిశీకుల పునరాగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: నిఫాప్రాంతంలో పారిపరిపాలనం నిర్వర్తించటంలో వివిధ శిబిరాలలోను తలదాచుకున్న కాందిశీకుల తిరిగి తమ తమ స్వస్థలాలకు చేరుకున్నట్లు విదేశాంగ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ డి. ఎరింగ్ లోక్‌సభకు తెలియచేశారు.

భారత్‌కు రష్యానుంచి ఆయుధ సహాయం లేదు

ఆస్ట్రేలియా పర్యటనలో టి. టి. కె. వివరణ

మెల్బోర్న్, ఏప్రిల్ 22: భారత రక్షణ కార్యక్రమానికి సహాయం చెయ్యాలన్న బాధ్యతను రష్యా పెట్టుకున్నదనడం నిజం కాదని, రష్యాయే మిగ్ విమానాల వ్యవహారంలో భారత్‌ను బలవంతం చేసిందని భారత రక్షణ ఆర్థిక సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

"భారత్‌కు రష్యా సైనిక సహాయం చేస్తుందనే సూచన గూడా ఎక్కడాలేదని ఆయన చెప్పారు.

పర్వత రక్షణానికి తగిన చిన్న ఆయుధాలు

భారత్‌లో ఫ్యాక్టరీ స్థాపనకు రష్యా అంగీకారం

గాంగ్టక్, ఏప్రిల్ 22: పర్వతప్రాంతాలలో యుద్ధానికి అనువైన చిన్న ఆయుధాలను సరఫరాచేయటానికి. భారతదేశములో వాటిని తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పటానికి సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. రష్యాలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ ఈ ఆయుధాల విషయమై సోవియట్ ఉద్యోగులతో చర్చలుజరుపుతారు.

కైరో, ఏప్రిల్ 21: జోర్డన్‌లో పరిస్థితి దాదాపు సాయుధవిప్లవంగా తయారయ్యిందని అధికార వార్తాపత్రిక, 'అల్‌అహ్రాం' నేడు వెల్లడిచేసింది.

అధికారభాషా బిల్లు విరమణ

రాజాజీ సూచన

తిరుచిరాపల్లి, ఏప్రిల్ 22 : అధికారభాష విషయంలో లోక్‌సభలో శ్రీ నెహ్రూ చెప్పినది అమలుపరచాలి అంటే రాజ్యాంగాన్ని సవరించాలనీ, ఇందుకు పీఠికగా (వస్తుతత్వమిచ్చిన ఉపబంధాలను తొలగించటానికి) రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టి శ్రీ రాజాజీ, రాజగోపాలాచారి నేడిక్కడ పేర్కొన్నారు.

ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ తన ప్రతిపాదన ప్రభుత్వం నమ్మలేకపోతుందనే అశిస్తున్నానన్నారు.

తిరుచి జిల్లా స్వతంత్రపార్టీ సమావేశంలో శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించేందుకు పాటుపడవలసిందని దక్షిణత్యులను అభ్యర్థించారు.

"కాంగ్రెస్‌సంస్థ మొదట వెనకొల్పబడింది మద్రాసులో. ఉన్నవన్నీ ఇక్కడనుంచి మొదట ఆలోచించింది మద్రాసులో. అంచేత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించే ఉద్యమం కూడా మొదట మద్రాసురాష్ట్రంలోనే ప్రారంభం కావాలి" అని అన్నారు.

దేశంలో అధర్మంపాతుకు పోయిందని, దీనిని పెకిలించి ధర్మం స్థాపించడమే తన లక్ష్యమని అన్నారు.

ప్రజలలో ఇప్పుడున్నంత భీతి మిరెప్పుడూ లేదన్నారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనేందుకు పాశ్చాత్యదేశాలనుంచి సర్వసహాయం పొందాలని పార్టీ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు:

తిరుమలైలో మైసూరు ప్రభుత్వ కుటీరాలు

తిరుపతి, ఏప్రిల్ 22: తిరుమలైలో 50 శాతం ఖర్చు విరాళంగా ఇచ్చే ప్రతిపదికపై మైసూరు ప్రభుత్వం కట్టించిన 'కుటీరాలకు మైసూరు రెవెన్యూమంత్రి శ్రీ ఎం.వి. కృష్ణయ్య ప్రారంభోత్సవం చేశారు.

మైసూరు ప్రభుత్వంవారి అతిథి గృహంలో మైసూరు పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ వి. పాటిల్ ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజలందరూ స్వామిని పూజించేందుకు వీలుగా ఆలయద్వారాలు తెరచివుంచాలని, యాత్రికులకు తగినంతగా తలదాచుకునే వసతి కల్పించడం అవసరమని అన్నారు. 21 కుటీరాల నిర్మాణము పూర్తికావస్తున్నదని, మరికొన్ని కుటీరాలు కట్టించడము మైసూరు ప్రభుత్వ అభిప్రాయమని ఆయన అన్నారు.

తిరుపతిలోను, కాళహస్తిలోను విశ్రాంతి మందిరాలు, సత్రాలను కట్టించుటకు మైసూరు ప్రభుత్వం నిర్ణయించుకున్నదని మైసూరు ప్రధాన ఇంజనీరు శ్రీ నాగేశ్యం ప్రకటించారు.

ఎన్. సి. సి. అధికార్లకు ప్రీ-కమీషన్ శిక్షణ

పాటియాలాలో ప్రారంభం

పాటియాలా, ఏప్రిల్ 20. ఎన్. సి. సి. అధికార్లను సైనికాధికారులుగా నియమించుకునే ముందు 80 రోజులపాటు యిచ్చే శిక్షణా కోర్సుకు పంజాబ్ ప్రభుత్వ విద్యా కమీషనర్, శ్రీ సి. డి. కపూర్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. పంజాబ్, అస్సాం, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ - కాశ్మీర్‌లో నివిధ కళాశాలలకు ప్రాతినిధ్యం వహించే 31 మంది ఎన్. సి. సి. అధికారులకు ఇచటనిస్తున్న ప్రత్యేకమైన సైనిక శిక్షణ యివ్వబడుతుంది.

సమితుల స్థానంలో హోంగార్డుల నిర్మాణం

వరంగల్లుజిల్లా పరిస్థితి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, ఏప్రిల్ 19 వరంగల్లు నగరంలో హోంగార్డుదళాన్ని నిర్మాణకార్యక్రమాన్ని శ్రీ వి. బ్రహ్మానందాచారిగారు ప్రారంభించారు.

ఈ సందర్భంలో తమ ప్రసంగంలో 1948 హోంగార్డుల చట్టాన్ని అనుసరించి సమీకరించబడిన ఈ హోంగార్డులు, ఆత్మరక్షణ ప్రాధాన్యత కల్గినవారనీ, రక్షణలో ఏడు జిల్లాలలో ఈ హోంగార్డుల కంపెనీలు ప్రథమంగా ఏర్పరుచున్నాయనీ, కాలం గడచిన కొద్దీ ఈ హోంగార్డుదళాలు సమితి స్థానంలో విస్తరణ చేయబడగలవనీ, ప్రస్తుతం ఈ దళాలలో మగవారినే చేర్చుకుంటున్నప్పటికి క్రమంగా మహిళలనుకూడా సమీకరించటం జరగగలదని అరుణ అవారు. శిక్షణను పూర్తి చేసుకొన్నతర్వాత ఈ హోంగార్డులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించగలరని జరిగిస్తున్నారు.

తరువాత కలెక్టర్ హోంగార్డులచేత ప్రమాణస్వీకారం చేయించారు. అగ్నిమాపకం, ప్రమాదరక్షణ, ప్రాథమికచికిత్స మొదలగునవి ప్రదర్శింపబడ్డాయి.

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ యం. యస్. లక్ష్మీనరసయ్యగారు ఆజం జాహి మిల్లు కార్మికుల సంఘం వారు సమర్పించిన స్వాగత పత్రాన్ని స్వీకరించి "అధికోత్పత్తి సాధనకై కార్మికులు అనిశ్రాంతంగా కృషి చేయాలని" విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆజం జాహి మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ భండారు నాగభూషణరావు (ఎం. ఎల్. ఏ.) మంత్రికి స్వాగతపత్రాన్ని సమర్పిస్తూ కార్మిక సమస్యలను సమీక్షించారు. మంత్రి తమ ప్రసంగంలో కార్మికులకు రావలసిన బోనస్సు, మొదలగు సమస్యలు శాంతియుతంగా పరిష్కృతం కాగలవనీ, ఈ సందర్భంలో తాము లేబర్ కమీషనర్‌తో సంప్రదించగలమని చెప్పారు.

మిల్లులో ఏ భాగమైనా యూనిఫేస్ట్రాన్ని భయం అక్కరలేదనీ, పరిశ్రమలు యూనిఫేయటం, కార్మికులను తొలగించటం అనేది ప్రభుత్వ విధానం కాదన్నారు. జాతీయనిధికి మిల్లు కార్మికులు 50 వేలు ఇచ్చినందుకు వారిని మంత్రి ప్రశంసించారు.

అంతకు పూర్వం శ్రీ లక్ష్మీనరసయ్యగారు వట్టణ కాంగ్రెసు కార్యకర్తల గోష్ఠిలో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డా॥ టి. యస్. మూర్తిగారు ఆయనకు స్వాగతమిస్తూ భారీ విద్యుత్పరికరాల కర్మాగారం రాష్ట్రంనుండి తరలిపోకుండా జరిగిన కృషిని ప్రస్తుతించారు.

ప్రాదేశిక సంఘాధ్యక్షుడు శ్రీ యస్. సుధాకరాచారిగారు ప్రసంగిస్తూ వరంగల్లులో భారీ పరిశ్రమలు నెలకొల్పవలసిన ఆవశ్యకతను మూర్తి నిజదపరచారు. ఇటువంటి పరిశ్రమల స్థాపనకు కావలసిన సదుపాయాలన్నీ ఈ నగరంలో సమకూరి ఉన్నాయి కనుక ప్రభుత్వం ఇందుకు పూనుకోవాలన్నారు.

హనుమకొండ టౌన్‌హాలులో ప్రసంగ

ఆత్మకూరులో వడగళ్ల వాన

1500 యకరాల పరిపైరు నష్టం

నెల్లూరు, ఏప్రిల్ 22: నిన్నసాయంత్రం (21 తేదీ) ఆత్మకూరులో వడగళ్ళవాన కురిసింది.

ఒంకాయ అంత ప్రమాణములో వడగళ్లు పడినట్లు 1500 యకరాలలో పరిపైరు నష్టమైనట్లు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, ఆత్మకూరు పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరమణారెడ్డిగారి ద్వారా తెలిసింది.

తహసిల్దారు, పంచాయతీబోర్డు అధ్యక్షుడు గ్రామకరణం వెళ్లి వడగళ్ళవాన ఫలితముగా నష్టపడినవారి సహాయార్థానికి పూనుకొన్నారు.

దీపాలు వగైరాలు పగిలిపోయి పంచాయతీ బోర్డుకు కూడా నష్టము సంభవించింది.

హెడన్‌సా

మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సాలో పుర్భుజానము పోగొట్టు మందులేవి లేవు—అట్టలకు మరకకాదు.

DZ-1285 TG

మీకు ప్రియమైన పాన్‌మాస్ బీడాను ఇలాగా ఆస్వాదిస్తారా

PANMASS
Your Favourite
BEEDA IN TABLET
FOR CHEWING PLEASURE
CLEAN—CONVENIENT/
AROMATIC
NON—STAINING
Manufacturers
KRISLAR INDUSTRIES
P. B. No. 13, V. V. Puram, Bangalore-4.



కుటుంబానికంతా ఆధారము
జెయికో
సినలైన సైమ్ తూపేది. ఎంతైనా నమ్మకమైనది
ఒడుదుడుకులేని కుటుంబానికి శెయికో అలారమ 'కామెల్' సైము ముఖ్యం. అసినకి, బదికి, సినిమాకి కూడా. మన్నికమైన బిగ్గరాలతో పరిపక్వ కాలం తూపడానికి సినలైనది. మన్నికకు నమ్మకమైనది. శెయికో అలారం మీద ఆధారపడే కుటుంబంగడియారంలా పనిచేస్తుందనడంలో ఆశ్చర్యంలేదు. విదేశీయం సాంకేతిక సహాయంతో తయారీ.
మన్నికైన వాచీ వ్యాపారస్తులందరివద్ద దొరకును
జెయినా టైమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ-6.
హోల్ ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు
మెసర్స్ పి. కె. సేథ్, కె. ఇండస్ట్రీస్, కుర్లాస్.
మెసర్స్ పి. కె. సేథ్ & కంపెనీ, 127 బ్రిగేడ్ రోడ్, బెంగుళూరు.
JWT-JC-244678

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రకటన

ఈ యూనివర్శిటీచే అచ్చువేయించి, అమ్మబడే యీ క్రింద తెలియచేసిన పాఠ్యపుస్తకములు తిరుపతి యూనివర్శిటీ ఆఫీసునందు 1963 మేనెల 15 వ తేదీనుండి విక్రయమునకు సిద్ధముగా నుండగలవు.

1. 1964 ఎస్. ఎస్. ఎల్. సి. మెట్రిక్యులేషన్ పరీక్షల తెలుగు, సంస్కృత డీటెయిల్డ్ టెక్స్ట్ పుస్తకములు } ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతములకు.
2. 1964 ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హిందీ టెక్స్ట్ పుస్తకము } —డిటో—
3. 1964 ప్రీయూనివర్శిటీ పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు (పద్య, గద్యములుగల భాగముల) డీటెయిల్డ్ స్టడీస్ పుస్తకములు } శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతముమాత్రము
4. 1965 యూడుయేండ్ల డిగ్రీకోర్సు పరీక్షలకు (పద్య, గద్యములుగల భాగముల) డీటెయిల్డ్ స్టడీస్ పుస్తకములు 1963 పరీక్షలకు నిర్ణయించిన అచ్చు పుస్తకములే 1964, 1965 సం.లకు ఉపయోగించును. } శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతమునకు మాత్రం

ఈ పాఠ్య పుస్తకములు పాఠశాలలకు, కాలేజీలకు, విద్యార్థుల కోఆపరేటివ్ స్టోర్సులకు మాత్రమే పంపబడును.

ప్రైవేట్‌గా పుస్తకములు గోరువారు పూర్తి సొమ్ము పంపుచూ, రిజిస్ట్రీరుసుమును కలిగి పుస్తకములకొరకు వ్రాయగోరడమైనది. ఆర్డరు ఫారములు ఇతర వివరములు కోరువారు స్వంత అడ్రసు వ్రాసి 0-25 నాపై. పోస్టేజి వేసిన కవరు పంపవలెను.

యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి. తేది: 15 ఏప్రిల్, 63. } రిజిస్ట్రారు.

నొప్పులను పోగొట్టుకొనుటకు
సారిడన్ 'రోష్'
వేసుకోండి!



ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు
సారిడన్ నొప్పులకు వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మూడు విధములుగా పని చేస్తుంది—నొప్పిని పోగొట్టుతుంది. నీరసపరుస్తుంది మరియు నవోత్సాహమును కలిగిస్తుంది.
తలనొప్పి, ఒళ్లునొప్పి, పంటినొప్పి, ఋతుక్రమం రింగుట, మామూలు అస్వస్థతలు మొదలైనవాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిశ్చయముగా మరియు నిరపాయముగా ఉపశమనము యిస్తుంది. ఒక సారిడన్ బిళ్ళ పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ½ నుండి ¼ బిళ్ళ వరకు చాలును.
'రోష్' తయారు ఏకైక పంపిణీదారులు: వాల్టాస్ లిమిటెడ్